

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శుక్రవారం | 2 మే 2025


# ప్రతి హామీ అమలు చేస్తున్నాం

- అన్ని వర్గాల సంక్షేమమే కూటమి ధ్యేయం
- దేశంలోనే పెద్ద మొత్తంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మనదే
- రేపటి నుంచి అమరావతిలో నూతన అధ్యాయం ప్రారంభం
- ఊళ్లపాలెంలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ స్వామి
- రూ.20 లక్షలతో నిర్మించిన బీట్ సిసి రోడ్డు ప్రారంభం




సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం ఊళ్లపాలెంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మంత్రి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం అదే గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో నిర్మించిన బీచ్ సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ కూటమి 10 నెలల పాలనలోనే రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత

మిగతా 3లో

## కూటమి పాలనలో ప్రజలంతా ఆనందం: దామచర్ల జనార్ధన్

8 లో...






## మేడే విప్లవ పోరాట స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు కోసం పోరాడుదాం



## సీబీజీ ప్లాంట్ ఏర్పాటు ముందుకొచ్చిన ఆస్ట్రేలియా సంస్థ

**మంత్రి గొట్టిపాటితో ఆస్ట్రేలియా ప్రతినిధుల బృందం భేటీ**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఆస్ట్రేలియాకు చెందిన ఆర్వెన్సిస్ గ్రూప్ రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు తాడేపల్లిలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఆ సంస్థ ప్రతినిధులు గురువారం భేటీ అయ్యారు. ఈ క్రమంలో రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఉన్న విస్తృత అవకాశాలను మంత్రి ఆర్వెన్సిస్ గ్రూపు సంస్థ ప్రతినిధులకు వివరించారు. ప్రభుత్వం వైపు నుంచి పెట్టుబడిదారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. దీనిపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆర్వెన్సిస్ ప్రతినిధులు రాష్ట్రంలో తొలుత ఒక సీబీజీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. 12-20 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ప్లాంట్‌ను సుమారు రూ.150 కోట్ల పెట్టుబడితో నెలకొల్పుతామని మంత్రికి వివరించారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ప్రాజెక్టుల ఏర్పాటుకు సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు మంజూరు చేస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఆర్వెన్సిస్ సీబీజీ ప్లాంట్ ఏర్పాటుతో యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఆర్వెన్సిస్ గ్రూప్ ప్రతినిధులను మంత్రి గొట్టిపాటి అభినందించారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- విద్య, వైద్యం, స్వయం సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత
- కొత్తపేటలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన జోనల్ ఇన్‌చార్జ్ అధికారి కృష్ణబాబు
- గుండ్లకమ్మ రిజర్వాయర్ పరిశీలన, మద్దిపాడు ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ



నాగులుప్పలపాడు, మద్దిపాడు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తెలుసుకుని వాటి ప్రయోజనాలను పొందడంపై అవగాహన కలిగి ఉండాలని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇంచార్జి అధికారి ఎం.టి. కృష్ణబాబు చెప్పారు. గురువారం జిల్లాకు వచ్చిన ఆయన నాగులుప్పలపాడు మండలం కొత్తకోట గ్రామంలో ఎన్టీఆర్ భరోస సామాజిక భద్రతా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, స్థానిక ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్‌లతో కలిసి పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఆయన స్వయంగా నగదు అందజేసి వారి కుటుంబ స్థితిగతులను, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి, పొందుతున్న సంక్షేమ పథకాల ప్రయోజనాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో డ్వాక్రా మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు పొందడంపై ప్రజలు అవగాహన కలిగి వుండాలన్నారు. ఆరోగ్యము, విద్య, స్వయం సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. క్యాన్సర్, బిపి, షుగర్ తదితర రోగాలను గుర్తించేందుకు ఎన్‌సిడి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిఎన్ విజయ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామానికి

మిగతా 3లో



## అమరావతి పునఃప్రారంభ సభకు వెళ్లే ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. వీరికి అవసరమైన తాత్కాలిక వసతి, అల్పాహారం అందించేందుకు విష్ణుప్రియ కళ్యాణ మండపం, క్విజ్, రైజ్ కాలేజీలలో చేస్తున్న ఏర్పాట్లను జెసి ఆర్.గోపాలకృష్ణతో కలిసి గురువారం ఆమె పరిశీలించారు. అన్నమయ్య జిల్లా నుంచి 30 బస్సులలో 1500 మంది, కడప నుంచి 70 బస్సుల్లో 3000 మంది, తిరుపతి నుంచి 70 బస్సులలో

మిగతా 3లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# జిల్లా కేంద్రంలో పింఛను పంపిణీ చేసిన కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో పెన్షన్ల పంపిణీ సక్రమంగా జరిగిందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. గురువారం స్థానిక బాపట్ల మున్సిపాలిటీ భీమవారిపాలెం సచివాలయం పరిధిలో పెన్షన్లను జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2,78,052 పెన్షన్ దారులకు వివిధ రకాల పెన్షన్లు పంపిణీ చేయవలసి ఉందని గురువారం ఉదయం 10 గంటలకు 1,54,155 మందికి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. జిల్లాలో ఉదయం 5 గంటల నుండి అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణీ



చేయడం ప్రారంభించారని ఇప్పటి వరకు 70 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. బాపట్ల మున్సిపాలిటీ భీమా వారి పాలెం కాకి సుబ్బులు అనే వృద్ధురాలకు 4 వేల రూపాయలు వృద్ధాప్య పెన్షన్‌ను కలెక్టర్ అందజేశారు. భీమవారిపాలెంలో పఠాన్ జానీ భాష అనే వికలాంగుడుకు 6వేల రూపాయల పెన్షన్ ను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా వెలుగుబడిన తరగతులసంక్షేమ శాఖ అధికారి శివలీల, మున్సిపాలిటీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, డిఆర్‌డిఏపిడి సిసి టి శ్రీధర్, తెదేపా పట్టణ అధ్యక్షుడు గోలపల శ్రీనివాసరావు, జనసేన యువ నాయకుడు కారుమూరి ఆంజినేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీలో ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలం లోని ముత్తాయపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు నరసింహారావు, మునేశ్వరరావు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ చేసిన తెదేపా నాయకులు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని కొండుబొట్లపాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు మండల తెదేపా నాయకులు. బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని, సచివాలయ సెక్రటరీ ఝాన్సీ రాణి, నాని, జీవన్, జయమ్మ, ఉదియ, గజ్జి వెంకటేష్ బ్యుల, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శుభకార్యాలలో అనగాని శివప్రసాద్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని కావూరు, రాజోలు గ్రామాలలో జరుగుతున్న వివాహాల మహోత్సవంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే జొన్న గడ్డ వారి పాలెం లో అనగాని వారి ఓణీల ఫంక్షన్ లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, తాత ఏడుకొండలు, ఎం ఆర్ కె మూర్తి, పూషడపు కుమార్ స్వామి, కొనకళ్ల రవి కిరణ్, నాగుల నరేంద్ర, మండవ తాతాజీ, బోలగాని సుబ్బారావు, మత్తి శీను, ఈ ఊరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపిన రజని



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం బండ్రెడ్డి రజని రిక్షా కార్మికులకు, డబ్బు కళాకారులకు కండువాలు, పండ్లు పంపిణీ చేసి మే డే శుభాకాంక్షలు తెలిపారు. శ్రమించే శ్రామికులను, కష్ట పడే కార్మికులను మనం గుర్తించాలని కోరారు.

## సీఎం సహాయనిధి పేద వర్గాలకు వరంలాంటిది

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిధి పేద వర్గాలకు వరం లాంటిదని వేమూరి శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చుండూరు మండలం పెనుగుదురుపాడు గ్రామానికి చెందిన మానం రత్తయ్య మెదడు సంబధిత వ్యాధితో ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్(యల్ వో సి)చికిత్స కోసం బిల్లును వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ ఓ సి రూపం



లో రూ.1,25,000 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని మానం రత్తయ్య కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి రూపం లో మాజీ మంత్రి,శాసనసభ్యులు ఆనంద బాబు గురువారం అందించారు.

## జెండా వందనం చేసిన విజయబాబు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్థానిక పంచాయతీలోని సంపద కేంద్రం వద్ద చెరుకుపల్లి గుళ్ళ పల్లి పంచాయతీ లోని కార్మికులు మేడే సందర్భంగా జండా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెరుకు పల్లి పంచాయతీ కార్యదర్శి విజయబాబు పాల్గొని ముం దుగా జెండా వందనం చేసి అనంతరం గాంధీజీ విగ్రహా నికి నివాళులర్పించి కార్మికులు స్వీట్స్ పంచుకున్నారు. కార్యక్రమంలో నాంచారయ్య, బాలాజీ, ఏసుబాబు, శివ య్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రావు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మే డే జెండా ఆవిష్కరించి నాయకులు



నగరం, మేజర్‌న్యూస్ : దేశ వ్యాప్తంగా కార్మికులు సాధించు కున్న రోజుకు 8 గంటల పని సమయాన్ని కేంద్ర ప్రభుత్వం మార్చేందుకు ఉరకలేస్తోందని మేడే స్ఫూర్తితో దేశంలోని కార్మిక వర్గమంతా ఐక్యంగా ఈ విధా నాన్ని తిప్పికొట్టాలని రేపల్లె డివైఎఫ్ఐ నాయ కులు కెవి లక్ష్మణరావు, సీపీఎం మండల కార్య దర్శి కె. గోపీలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన నగరంలోని పలు ప్రాంతాల్లో మండల సిఐటీయూ ఆధ్వర్యంలో ముఠా, ఆటో, భవన నిర్మాణం, కార్పెంటర్స్, అంగన్‌వాడీ, ఆశ, రిక్షా సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రైవేటీకరణకు పూనుకుంటున్న ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ కార్మిక హక్కులు సాధించుకునేందుకు ఈ నెల 20న నిర్వహించే కార్మికుల సమ్మె పోరాటానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. తొలుత స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు ఎం. చంద్రరావు, ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గాలి మరియదాసు, సీపీఎం మండల కార్యదర్శి కె. గోపీలు పలు ప్రాంతాల్లో మేడే జండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటీయూ నాయకులు రాంబాబు, ఎస్. సాంబశివరావు, ఎ. శ్రీను, హుస్సేన్, అంగన్‌వాడీ నాయకులు నళిని, ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక జెండా ఆవిష్కరించిన ఎస్సై



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని మే డే సందర్భంగా సిఐటియు ఆటో యూనియన్ కార్మికుల ఆహ్వానం మేరకు కార్మిక జెండాను ఆవిష్కరించారు చందోలు ఎస్సై వెంకట శివ కుమార్ యాదవ్, ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో మే డే వేడుకలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సిపిఐ కార్యాల యంలో గురువారం మేడే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే జెండాను సిపిఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బందారు శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చికాగో అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం సంఘటిత పోరా టాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. 139 సంవత్సరాల క్రితం కార్మికులు ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న 8 గంటల పనిని 12 గంటలకు మార్చే విధంగా చట్టాలను తీసు కువస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మే



20న దేశవ్యాప్తంగా జరుగు తున్న సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని శ్రీనివాసరావు కోరారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నాయకులు విష్ణుమొ లకల శ్రీనివా సరావు,ఓబులశెట్టి రమేష్, భవన నిర్మాణ కార్మి కులు కె.సత్యనారాయణ, నాగరాజు పాల్గొన్నారు.

## మోహన్ రాజును సన్మానించిన మీడియా మిత్రులు



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన టి.మోహన్ రాజు ను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల జర్నలిస్ట్ మిత్రులు. కోటిపల్లి మురళి, రెడ్డి సుబ్బారావు, గోపిశెట్టి రాఘవ, సాగర్, బత్తుల పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కృష్ణకిషోర్‌రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లుపల్లె గ్రామంలో పూల లక్ష్మీపతి కుమారుడు చి.వెంకటేశ్వర్లు, విజయలక్ష్మిలకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బద్రి గోపాల్ రెడ్డి, కంకర రామశంకర రెడ్డి, కంకర వెంకట రెడ్డి, సుగాలి వెంకటేశ్వర్లు, రామయ్య, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉలవపాడు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం పక్కన వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో బాబా 11వ వార్షికోత్సవ కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం కాగడ హారతి, పాలాభిషేకం మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమం, సాయంత్రం సంధ్య హారతి, పల్లకి సేవ, భక్తులు బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.





# ప్రతి హామీ అమలు చేస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి** పించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే. ప్రతి నెలా రాష్ట్రంలో 63 లక్షల మందికి రూ. 2,717 కోట్లు, ప్రకాశం జిల్లాలో 2.83 లక్షల మందికి రూ.123 కోట్లు పంపిణీ చేస్తున్నాం. పింఛన్ రూ.200 నుంచి రూ.2 వేలకు, రూ.2 వేలను రూ.4 వేలకు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుదే. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. పింఛన్ రూ 4 వేలకు పెంచాం, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. మత్స్యకారులకు వేట నిషేధ కాలభృతి రూ.10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచాం. ఎస్సి, బీసీలకు ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షలు, ఎస్టీలకు రూ.3.25 లక్షలు ఇవ్వబోతున్నాం. చేపల చెరువుల రైతులకు రూ.1.50 పైసల సబ్సిడీకి విద్యుత్ ఇస్తున్నాం, మత్స్యకారులకు వలలు, డీజిల్ సబ్సిడీకి అందజేశాం. సోనా బోట్ల వివాదంలో తమిళనాడు ప్రభుత్వం ముందుకు వచ్చి అక్రమంగా ఏపీలోకి ప్రవేశించిన బోట్లపై కేసులు పెడతామని తెలిపింది. ఇది కూటమి ప్రభుత్వం సాధించిన విజయమని మంత్రి తెలిపారు. రేపటి నుంచి అమరావతిలో నూతన అధ్యాయం ప్రారంభమవుతుందని, ప్రధాని మోదీ అమరావతిలో వేల కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు మంత్రి డోలా తెలిపారు. తెలుగువారు గర్వపడేలా అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని మంత్రి స్వామి అన్నారు.





# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి** మెయిన్ తారురోడ్డు వేయించానని, స్థానికులు కోరుకున్నట్లుగా తాగునీటి సరఫరాకు అవసరమైన ఫిల్టర్ బెడ్స్ ఏర్పాట్లపై దృష్టి సారిస్తామని, కొత్తకోట వాగుపై బ్రిడ్జి నిర్మాణం, గ్రామానికి బస్సు సౌకర్యం, స్థానిక చెరువులో తామరాకు పూడికతీత పనులు చేపడతామని చెప్పారు.

### గుండ్లకమ్మ రిజర్వాయర్ పరిశీలన



అనంతరం గుళ్లాపల్లి గ్రోత్ సెంటర్‌ను, తదుపరి గుండ్లకమ్మ రిజర్వాయర్‌ను పరిశీలించి స్థానిక మత్స్యకారులతో సమావేశమయ్యారు. స్థానికేతరులు ఇక్కడ చేపలు పట్టకుండా చూడాలని, తాము చేపలు విక్రయించుకునేందుకు ఒక షెడ్డులాంటి నిర్మాణం కావాలని మత్స్యకారులు కోరారు.

### మద్దిపాడు ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

చివరిగా మద్దిపాడు పిహెచ్‌సిని వీరు తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఓపి రిజిస్ట్రేషన్, ల్యాబ్, ఫార్మసి, తదితర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని సౌకర్యాలు, రోగులకు అందిస్తున్న సేవలపై కృష్ణ బాబు అరా తీశారు. ఆయా కార్యక్రమాలలో వారి వెంట ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, డిఆర్‌డిఏ పిడి నారాయణ, జెడ్పీ సిఈవో చిరంజీవి, డిఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, డిసిహెచ్‌ఎస్ శ్రీనివాస నాయక్, జిల్లా మత్స్యశాఖ అధికారి సిహెచ్ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ బాల శంకరరావు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అమరావతి సభను విజయవంతం చేయండి: నూకసాని

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అమరావతి సభకు వేలాది మందిగా విచ్చేసి విజయవంతం చేయాలని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడారు. 2014లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, విశ్వమానవ దృష్టితో, అద్భుతమైన రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రైతుల నుంచి 34 వేల ఎకరాలు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా స్వచ్ఛందంగా సమకూర్చుకోవడం దేశ చరిత్రలోనే ఒక అపూర్వ ఘట్టమని కొనియాడారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అభివృద్ధిని, రాజధాని లక్ష్యాలను తుంగలో తొక్కి, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని




భిన్నాభిప్రాయాల అగ్నిగుండంలా మార్చిందని విమర్శించారు. ఆ సమయంలో అభివృద్ధి పూర్తిగా అడ్డంకులకు గురైందన్నారు. పరిపక్వమైన ప్రజల తీర్పుతో, తెలివైన నిర్ణయంతో ప్రజలు మళ్లీ చంద్రబాబు నాయుడు గారిని అధికారంలోకి తీసుకురావడం ఒక సాహసోపేతమైన అడుగుగా పేర్కొన్నారు. బీజేపీ, జనసేన, తెలుగుదేశం కూటమిగా ఏర్పడి సాధించిన 164 సీట్లతో ప్రజలు అభివృద్ధిని కోరుకున్న తీరును ప్రశంసించారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు అమరావతిలో ప్రారంభించనున్న రూ. 49,000 కోట్ల విలువైన రాజధాని నిర్మాణ కార్యక్రమాలను చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. ఇందులో భాగంగా సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, న్యాయమూర్తుల నివాసాలు, ఎమ్మెల్యే, ఎంఎల్సీల నివాస సముదాయాల వంటి అనేక నిర్మాణాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ మహాప్రయోగానికి రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు 5 లక్షలమంది ప్రజలు హాజరవుతారని తెలిపారు. ప్రకాశం జిల్లా నుంచి 8 నియోజకవర్గాల నుంచి 470 వాహనాలలో షుమారు 20,000 మంది పాల్గొంటారని వివరించారు. బీసీ జనగణనను చేపట్టిన కేంద్ర ప్రభుత్వానికి మరియు దానికి సహకరించిన చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా మేడే వేడుకలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో మారెళ్ళ శంకరాపురం ముండ్లమూరు ఆర్.ఆర్.నగర్ గ్రామాల్లో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే జరుపుకున్నారు. సిపియం మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ విధానాలను వేగంగా అమలు చేస్తుందని కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక వర్గంపై బానిసత్వాన్ని రుద్దటానికి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్స్‌లు తెచ్చిందని అన్నారు. నష్టదాయకమైన ఈ కోడ్స్‌ను నోటిఫై చెయ్యాలని ప్రయత్నం చేస్తుంది కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న చట్టాలన్నీ బ్రిటిష్ కాలంలోనే పోరాడి సాధించుకున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన ప్రైవేటీకరణ కాంట్రాక్టు వల్ల తక్కువ వేతనాలతో పనిచేయటం పని భద్రత లేకపోవడం లాంటి అనేక సమస్యలతో కార్మిక వర్గం నేటికీ ఇబ్బందులు పడుతున్నరని, కార్మిక హక్కులు లేకుండా దోపిడీని తీవ్రతరం చేయడానికి




కేంద్ర ప్రభుత్వం ఈ లేబర్ కోడ్‌ను తెచ్చిందని రోజుకు అతి తక్కువగా 178 రూపాయలగా నిర్ణయించి ధరలు పెరుగుతునవేతనాలు పెరగటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.హనుమంతరావు తిరుపతమ్మ ఎర్రయ్య, రమేష్, గంగినేని సత్యం తదితరులు పాల్గొన్నారు.

# భారీచోరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

**125 సవర్ల బంగారంతో పాటు, రూ.1.50 లక్షలు నగదు స్వాధీనం**

**24 గంటల్లో కేసును ఛేదించిన చీరాల వన్ టౌన్ పోలీసులు**

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ఆన్ లైన్ బెట్టింగ్‌లకు, వ్యసనాలకు బానిసగా మారి ఓఇంట్లో భారీ చోరికి పాల్పడిన ఇద్దరు యువకులు.. చివరికి పోలీసులకి చిక్కి కటకటాల పాలయ్యాడు. బాపట్ల జిల్లా చీరాల చెందిన ఆజాద్ ప్రవేటు ఎలక్ట్రిషన్ వర్క్ చేస్తుంటాడు. ఇదే క్రమంలో చీరాల పువ్వాడవారి వీధి నివాసముంటున్న బీఈడి కళాశాల కరస్పాండెంట్ ప్రసాద్ రావు ఇంట్లో కొంతకాలంగా ఎలక్ట్రికల్ పనులు చేస్తున్నాడు. ఆన్లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడిన ఎలక్ట్రిషన్ ఆజాద్ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాడు. మరోపక్క బ్యాంక్ అప్పులతో ఇబ్బందులు పడుతున్న స్నేహితుడు మునీర్ సంప్రదించారు. ఇక ఇరువురు పక్కా ప్రణాళికతో ఎవరూ లేని సమయం చూసి కరస్పాండెంట్ ప్రసాద్ రావు




ఇంటిని దోచేశారు. సీసీ కెమెరా లు, బాధితులు తెలిపిన వివరాలు ఆధారంగా మొదటి నుంచి అనుమానిస్తున్న ఆజాద్‌ను పోలీసులు తమదైన శైలిలో విచారించగా అసలైన నిజాలు బయటికి వచ్చాయి. నిందితులు చీరాల మండలం కొత్తపాలెంలో ఉన్నట్లు సమాచారం తెలుసుకొని వన్ టౌన్ పోలీసులు వారిని అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 125 సవర్ల బంగారు ఆభరణాలతో పాటు, 1,50,000 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆన్లైన్ బెట్టింగులు, వ్యసనాలకు అలవాటు పడిన ఇద్దరు యువకులు దురాశతో దొంగతనానికి పాల్పడ్డారని అడిషనల్ ఎస్పీ విటలేశ్వర్ వెల్లడించారు.

బంగారం మొత్తం విలువ కోటికి పైగా ఉంటుందని ఏఎస్పీ వెల్లడించారు. దొంగతనాన్ని వెంటనే చేదించిన చీరాల వన్ టౌన్ సిఐ సురేపల్లి సుబ్బారావు, సిబ్బందిని ఏఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# అమరావతి పునఃప్రారంభ సభకు వెళ్లే ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలి

**మొదటి పేజీ తరువాయి** 3000 మంది అమరావతికి వెళ్తున్నందున శుక్రవారం తెల్లవారు ఝామున వీరు ఒంగోలుకు చేరుకుంటారు. కొంత విశ్రాంతి అనంతరం అల్పాహారం తిని అమరావతికి బయలుదేరి వెళతారు. అదే విధంగా ఒంగోలు మండలం నుంచి 2500 మంది, కొత్తపట్నం మండలం నుంచి 500 మంది మొత్తం 60 బస్సులలో వెళ్తారు. వీరి కోసం మినీ స్టేడియంలో బస్సులను, అల్పాహార ఏర్పాట్లను జిల్లా అధికారులు చేశారు. అల్పాహారంలో పులిహోర, అరటి పండు, వాటర్ బాటిల్స్ -2, బట్టర్ మిల్క్, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అధికారులు సిద్ధం చేశారు. ప్రణాళిక ప్రకారం సకాలంలో బస్సులు బయలుదేరి వెళ్ళేలా చూడాలని ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, ఇతర అధికారులను కలెక్టరు ఆదేశించారు.



సూర్య
www.suryaa.com



# ముగిసిన పరుచూరి రఘుబాబు స్మారక నాటకోత్సవాలు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామంలో గత 5 రోజులు గా పరుచూరి రఘుబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న పరుచూరి రఘుబాబు స్మారక 35వ జాతీయ స్థాయి ఆహ్వాన నాటక, నాటికల పోటీలు గురువారం రాత్రి జరిగిన ప్రదర్శన లతో ముగిశాయి.ప్రదర్శన లలో భాగం గా ముందుగా శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరి వారి "జనరల్ బోగీలు" నాటికను పి టి మాధవ్,గోపారాజు విజయ్ దర్శకత్వంలో ప్రేక్షకులను అబ్బురపరిచే లా నటీనటుల ప్రదర్శన చేశారు.కథా సారాంశం జీవితంలో ఓడలో, విమానంలో ప్రయాణం చెయ్యని వాళ్ళు ఉండచ్చు గానీ, రైల్లో ప్రయాణం చెయ్యని వాళ్ళు దాదాపుగా ఉండరనే చెప్పచ్చు.ప్రతి సామాన్యుడి ప్రయాణం రైలు మాత్రమే అందులో జనరల్ బోగీలో మాత్రమే ప్రయాణించటానికి యిష్టపడతారు.ఖర్చు తక్కువని, కారణాలేవైనా.రైల్వే వాళ్ళు ఎందుకో ఈ మధ్య మరీ దారుణంగా జనరల్ బోగీలు తగ్గించారు. దానితో జనరల్ బోగీలన్నీ కిక్కిరిసి ఉంటున్నాయి.రైల్వే వాళ్ళు బండి ఎక్కటానికి వచ్చిన వాళ్ళందరికీ టిక్కెట్లు యిస్తారు.రైల్లో ఖాళీ ఉన్నా లేకపోయినా జనాలు అలాగే ప్రయాణిస్తూ ఉంటారు. ప్రమాదమని తెలిసినా చివరకి ఫుట్ పాత్ మీద కూడా ప్రయాణిస్తూ ఉంటారు టాయిలెట్స్ లో కూడా ఓ పది మంది ఉంటారు.యిది జనరల్ బోగీలో ప్రయాణీకుల పరిస్తితి పొరపాటున ఎప్పుడైనా రైలు యాక్సిడెంట్ అయితే ఈ జనరల్ బోగీలో ప్రయాణించే ప్రయాణీకులు





ప్రమాదానికి గురి అయితే వాళ్ళ వివరాలు ఏవీ రైల్వే వాళ్ళ దగ్గర ఉండవు. ఎందుకంటే అవి జనరల్ టిక్కెట్లు కాబట్టి.దాని వల్ల యాక్సిడెంట్లో నష్టపోయిన కొన్ని కుటుంబాలకి అన్యాయం జరుతుందన్నది వాస్తవం.ఈ దౌర్భాగ్యం పోవాలని,జనరల్ బోగీలు పెరగాలని,అందులో ప్రయాణించే ప్రయాణీకుల వివరాలు రైల్వే వాళ్ళ దగ్గర ఉండాలని,వాళ్ళకి గుర్తింపు నివ్వాలని,సావిత్రమ్మ ఓ ఉత్తరాల ఉద్యమం ప్రారంభిస్తుంది. ఎందుకంటే రైలు ప్రమాదానికి గురయిన ఆవిడ కొడుకు ఉన్నాడో పోయాడో.ఆవిడకి తెలియకుండా పోతుంది.కొడుకు జాడ కోసం హైకోర్టులో పిల్ వేస్తుంది,అయినా ప్రయోజనం ఉండదు ప్రజా ప్రతినిధులందరికీ ఉత్తరాల మీద ఉత్తరాలు రాస్తుంది. అయినా ఫలితం ఉండదు.ఆవిడ చేస్తున్న ఈ పోరాటం. కొందరు ప్రముఖులకి యిబ్బంది కలిగిస్తుంది. ఆవిడని ఎలాగైనా అరెస్ట్ చెయ్యాలని చూస్తారు చివరకు విజయవంతులు అవుతారు.చెరసాలలో పెట్టినా ఆవిడ ఉద్యమం మాత్రం ఆగదని తెలియచేస్తుంది. ఆవిడకి కొందరు మద్దతు పలుకుతారు మనం కూడా మన మద్దతు తెలిపారు. రెండవ ప్రదర్శన గా అభినయ ఆర్ట్స్ వారి ఇది అతని సంతకం నాటకంను శ్రీ స్నిగ్ధ రచనచేయగా ఎన్ రవీంద్ర రెడ్డి దర్శకత్వంలో ప్రేక్షకులను కట్టిపడేసేలా ప్రదర్శించారు.అనంతరం పరుచూరి విజయలక్ష్మి జీవితకాల పురస్కార ప్రదానం చేశారు. అనంతరం బహుమతుల ప్రదానోత్సవ సభ నిర్వహించారు.ప్రదర్శనల అనంతరం నటీనటులకు ప్రదర్శనా పారితోషకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సినీ రచయిత,నటుడు పరుచూరి వెంకటేశ్వరవు,నటి పి శివ పార్వతి,నాటకోత్సవాల సమన్వయ కర్త డి. రామకోటేశ్వరరావు,వ్యాఖ్యాత డాక్టర్ ఐనాల మల్లేశ్వరావు,వెజండ్ల బసవపున్నారవు,వెజండ్ల సతీష్,వి శివరామ ప్రసాద్,ఎమ్ రామకోటేశ్వరరావు, నాటకోత్సాలను వీక్షించేందుకు అధిక సంఖ్యలో ప్రేక్షకులు పాల్గొన్నారు.



## టిడిపిలో 100 కుటుంబాలు చేరిక

చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని 29వ వార్డులో టీడీపీ నాయకుడు వల్లెపు వేణు ఆధ్వర్యంలో 100 కుటుంబాలు ప్రజలు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దేశంలో తెలుగుదేశం పార్టీకి ప్రత్యేక గుర్తుంపు ఉందన్నారు. బలమైన పార్టీగా నేడు టీడీపీ కొనసాగుతుంది అంటే దానికి ప్రధాన కారణం కార్యకర్తలే అని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం 29వ వార్డు నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం లో పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,మున్సిపల్ కమిషనర్ రషీద్, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డిసీచ్ కొండయ్య, అధికారులు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫా హైస్కూల్ విద్యార్థినిని అభినందించిన జెసి గోపాలకృష్ణ



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆల్ఫా విద్యార్థి తేజేశ్వర్ పదవ తరగతి బోర్డు పరీక్షల్లో 600కి 596 మార్కు లు సాధించి అద్భుతమైన ఫలితాన్ని నమోదు చేశారు. ఈ గొప్ప విజయాన్ని గుర్తించి ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల్ కృష్ణ టాపర్స్‌ను వ్యక్తిగతంగా అభినందించారు.ఈ గర్వకారణమైన క్షణం మా విద్యార్థులందరికీ గొప్ప ప్రేరణగా నిలుస్తుంది. ఇది ప్రతివారిలో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ప్రోత్సాహం కలిగిస్తుంది అని విద్యాసంస్థల ప్రిన్సిపాల్ రితీష్, టీ.నాయర్ తెలియజేశారు.

## రెండో రోజుకు చేరుకున్న అమ్మవారి తిరునాళ్ల



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగలాముఖి అమ్మవారి వార్షిక తిరుణాల మహొత్సవంలో భాగంగా రెండవ రోజు కార్యక్రమంలో కుంచలవారిపాలెం గ్రామానికి సంబంధించిన పెద్దలు చెంచు రెడ్డి, రవిచంద్ర రెడ్డి, తదితరులు ఆలయానికి విచ్చేసి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి తమ గ్రామానికి ఆహ్వానం పలుకుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి కిరాత రూప వారాహి దివ్య అలంకారము లో అమ్మవారి అలంకరణ జరిగింది. ఆలయ పూజారులు 16 మంది భక్తిశ్రద్ధలతో పావన ఘటనలు శిరస్సున ధరించి గ్రామ ఊరేగింపుకు బయలుదేరి వెళ్లి ఉన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఈ నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## మే డే శుభాకాంక్షలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: కార్మికుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని, తన కుటుంబ సభ్యుల మాదిరిగా కార్మి కుల బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపు తారని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి స్పష్టం చేశారు. కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. సంపద సృష్టికి మూలమైన కార్మికుల క్షేమం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.

## కార్మికుల హక్కులు, సమాజ పురోగతికి బలం: ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల అంకితభావాన్ని, త్యాగాలను స్మరించుకునే రోజు అని, సమాజ నిర్మాణంలో కార్మికులు నిరంతరం తమ శ్రమతో విశేష పాత్ర పోషిస్తున్నారని, వారి కృషి వల్లే మనం అభివృద్ధి చెందగలుగుతున్నామని కొనియాడారు. కార్మికులు అంటే కేవలం శారీరకంగా పని చేసే వారు మాత్రమే కాదని, వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు, నిర్మాణ రంగం నుంచి సేవా రంగం వరకు ప్రతి కార్మికుడు దేశ ఆర్థిక శక్తికి మూలస్తంభం అని,మన కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని ఎంతో ప్రాధాన్యతగా భావిస్తోందని, ఉద్యోగ భద్రత, సరైన జీతాలు, సామాజిక భద్రత వంటి అంశాల్లో పలు కార్యక్రమాలు అమలులో ఉన్నాయని, గిద్దలూరు నియోజకవర్గంలోనూ కార్మికులకు మద్దతుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు.ఈ సందర్భంగా, ప్రతి కార్మికుడికి వందనాలు తెలియజేస్తూ, మేం మీతో ఉన్నాం, మీ హక్కుల కోసం ఎల్లప్పుడూ పోరాడతాం. కార్మికుల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యం అని తెలియజేశారు.

## ప్రావిడెంట్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే ఆనందబాబు



వేమూరు (భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండలం జంపని గ్రామము లోని నన్నపనేని వెంకటరావు (ఎన్.వి.ఆర్)షుగర్ ఫ్యాక్టరీకి చెందిన 12 మంది ఉద్యోగులకు సంబంధించి జీతాల బకాయిలు,ప్రావిడెంట్ ఫండ్ నిధి రూ 37.72 లక్షలు చెక్కులను వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు గురువారం కార్మికుల అందించారు.ఈ సందర్భంగా ఆనంద బాబు మాట్లాడుతూ రైతులతో పాటు గ్రామాల అభివృద్ధిని కాంక్షించి ఏర్పాటు చేసిన సహకార చక్కెర ఫ్యాక్టరీ మూతపడడం తనకు ఎంతో బాధాకరమని,కొన్ని కారణాల వల్ల మూతపడినప్పటికీ నిరుద్యోగ యువతకు రైతు కూలీలకు ఉపయోగపడే విధంగా మరొక కర్మాగారాన్ని ఏర్పాటు చేసే విధంగా ముఖ్యమంత్రితో సంప్రదించి ప్రధానంగా గతంలో రిటైర్ అయిన ఉద్యోగులు విఆర్ఎస్ పెట్టుకున్న ఉద్యోగులు వారికి సంబంధించిన జీతాల బకాయిలు చెల్లింపుకు తన వంతు సహకరిస్తానన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆగిపోయిన ఫ్యాక్టరీని తిరిగి తెరిపించడానికి కృషి చేశానన్న విషయాన్ని గుర్తు చేశారు.2014లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉండగా ఉద్యోగుల వీఆర్ఎస్ కు ఆమోదం తెలపడంతో పాటు వారికి ఆర్థికపరంగా ఆదుకునేందుకు రూ 200 కోట్ల నిధులను సమకూర్చడం జరిగిందని,అదే సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ రావడం వల్ల ఆ నిధులు పంపిణీ చేయడానికి ఆటంకం ఏర్పడిందన్నారు. రూ 11 కోట్ల జీతాల బకాయిలు ఉండగా ఫేస్ వన్ ద్వారా 12 మంది ఉద్యోగులకు మే డే సందర్భంగా జీతం మరియు ప్రావిడెంట్ ఫండ్ నిధులు రూ 37.72 లక్షలు పంపిణీ చేస్తున్నామని మిగతా వారికి సంబంధించిన బకాయిలను త్వరలో అందించేందుకు కృషి చేస్తానన్నారు కార్యక్రమం లో లిక్విడేటర్ చంద్రకుమార్,ఫ్యాక్టరీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## మృదుల మోహన్ మల్టీ స్పెషాలిటీ వైద్యశాల ప్రారంభం

**- హాజరైన ఎమ్మెల్యేలు కందుల, ఉగ్ర**

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీనివాస థియేటర్ వద్ద మృదుల మోహన్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ శాసన సభ్యులు జంకె వెంకటరెడ్డి, టీడీపీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, సీపీఐ పార్టీ మార్కాపురం నాయకులు అందే నాసరయ్య, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, బీజేపీ మార్కాపురం ఇంచార్జ్ కృష్ణారావు, జనసేన నాయకులు నరసింహారావు, శ్రీనివాసులు, రవీంద్ర, వెంకట రమణ, మురళీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**వేసవిలో కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం**

**గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల**

పొదిలి, మేజర్‌న్యూస్: ఆర్యవైశ్య సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ వాసవి కళ్యాణ సదన్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ గునుపూడి సుబ్బారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఎంపీటీసీ గునుపూడి మాధవి దంపతుల ఆధ్వర్యంలో స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రమును గురువారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులు, ప్రజల సౌకర్యార్థం గునుపూడి భాస్కర్ దంపతులు కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రం ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ఏటా వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తున్న గునుపూడిపై ఆయన ప్రశంసల వర్షం కురిపించారు. తొలుత చలివేంద్ర ప్రారంభ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి గునుపూడి భాస్కర్ దంపతులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ నారాయణరెడ్డి, సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వివేమన, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి అవులూరి ఎలమంద, ఏఎంసి చైర్మన్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరి కుంట్ల అనిల్, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం భాష, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, చినారికట్ల సొసైటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, టిడిపి నాయకులు తానికొండ వెంకట్రావు, మహిళా నాయకులు సోమిశెట్టి శ్రీదేవి, షేక్ షాహినాజ్ బేగం, షేక్ మెహరున్నీసా బేగం, కిరణ్ మై, వీరిశెట్టి సురేష్, సామి రాజా పాల్గొన్నారు.

## ఘనంగా కలశ ప్రతిష్ట మహోత్సవం



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని ముదిరాజ్ పాలెంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండరామస్వామి ఆలయం వద్ద విమాన శిఖర కలశం పున ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. వేద పండితులచే అఖండ హోమాలు కలిశం ప్రతిష్ట, మహా కుంభాభిషేకం సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆధ్యాత్మిక ఉట్టిపడేలా మూడు రోజుల పాటు కార్యక్రమాలు చేపట్టారు. రామనామస్మరణలతో ఆ ప్రాంతం మారుమోగింది. కార్యక్రమానికి పట్టణ నలుమూలల నుండి వేలాదిగా ప్రజలు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సీతారాముల కల్యాణాన్ని ప్రజలు ఆనందంగా తిలకించారు. కార్యక్రమం అనంతరం నిర్వాహకులు భారీగా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరు శ్రీనివాసరావు, వడ్లమూడి సురేష్, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, చుండూరి శ్రీను, చక్కా కేశవరావు, డాక్టర్ తన్నీరు మల్లికార్జున తదితరులు పాల్గొని కోదండరామస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు. మోసంగి ప్రసాద్, హరి, బాలాజీ, రాజు వెంకటేశ్వర్లు, తారక, రామరాజు, విజయ్, మధుబాబు, నరేష్ కృష్ణంరాజు, శ్యాంప్రసాద్, చిన్నారావు, వేణు, ప్రసాద్, అయ్యప్ప, రమేష్, పోతురాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల యశ్వితరెడ్డికి గ్రాడ్యుయేట్ అవార్డు

**ముత్యాల భారతినారాయణరెడ్డికి పలువురు అభినందనలు**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారి పల్లె గ్రామపంచాయతీ సర్పంచ్, వైసిపి జిల్లాప్రధానకార్యదర్శి ముత్యాల భారతినారాయణరెడ్డి దంపతుల కుమార్తె ముత్యాల యశ్వితరెడ్డికి లండన్ క్వీన్ మేరీ విశ్వవిద్యాలయం వారు మాస్టర్ ఆఫ్ సైన్సు నందు గ్రాడ్యుయేట్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా లండన్ విశ్వవిద్యాలయం ఆవరణలో గ్రాడ్యుయేట్ ప్రధానోత్సవం సందర్భంగా ముత్యాల భారతి నారాయణరెడ్డి దంపతుల సమక్షంలో ముత్యాల యశ్వితరెడ్డి మాస్టర్ ఆఫ్ సైన్సు పట్టాను విశ్వవిద్యాలయం ప్రముఖులచే అందుకున్నారు. ఈ సందర్భంగా విదేశాల్లో ఉన్నతవిద్యను అభ్యసించి ప్రఖ్యాత లండన్ క్వీన్ మేరీ విశ్వవిద్యాలయం వారిచే గ్రాడ్యుయేట్ పట్టా పొందిన ముత్యాల యశ్వితరెడ్డికి అదేవిధంగా సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి దంపతులకు మండలానికి చెందిన పలువురు ప్రముఖులు, నాయకులు, అభిమానులు, అయ్యలూరివారిపల్లె గ్రామస్థులు ప్రత్యేక అభినందనలు తెలిపి ముత్యాల యశ్వితరెడ్డి మరింత ఉన్నత చదువులు చదివి మంచిపేరు సంపాదించాలని అన్నారు.

# సమన్వయంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

**ఏపి కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ నూతన ఛైర్మన్ మండవ మురళీకృష్ణకు అభినందనలు వెల్లువ**




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైనా మండవ మురళీకృష్ణకి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్మల్ నగర్‌లోని కార్యాలయంలో పత్రికా సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని కమ్మ సంఘాలను కలుపుకుని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, ఇప్పటికే రాష్ట్రంలో 12 హాస్టల్స్ ఉన్నాయని ఈ సంఖ్యని పెంచుతామని అన్నారు. ఈ ట్రస్ట్ ప్రధానంగా 4 అంశాలకు ప్రాధాన్యత ఇస్తుందని విద్య, వైద్యం, స్వయం ఉపాధి, క్రీడలు వంటి అంశాలపై దృష్టి సారిస్తుం దని, ఎవరైతే మెరిట్‌లో ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారో వారిని గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ మురళీకృష్ణ సమర్థవంతంగా సేవా కార్యక్రమాలు చేపడతారని నమ్మకంతో వారికి ఈ బాధ్యతలు పెద్దలు ఇచ్చారని, అనతి కాలంలో ప్రకాశం జిల్లా సంఘానికి గుర్తింపు తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో చిడిపోతు వెంకటేశ్వర్లు, అలా హనుమంతరావు, కాట్రగడ్డ రఘుపతి రావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, అబ్బూరి నవీన్, నాగుబోయిన భాస్కరరావు,పావులూరి పద్మజ, వద్దెంపూడి సుజాత, మండవ సుబ్బారావు, బొడ్డపాటి వెంకట్, మోటుపల్లి వెంకటేశ్వర్లు చౌదరి, అంగళకుర్తి నరసింహారావు, కరిచేటి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ సంఘాల ప్రముఖులు మురళీకృష్ణని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధి హామీ పనులను ఎంపిడిఓ పరిశీలన

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఇమ్మడి చెరువు గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్‌బాషా, ఉపాధి హామీ సిబ్బందితో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని మస్టర్లల నిర్వహణలో ఎటువంటి అవినీతి జరగకూడదని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం పంచాయతీలో మూగజీవాల కోసం నిర్మించిన నీటి తొట్లను పరిశీలించారు. ఎండలు సమీపిస్తున్న తరుణంలో మూగజీవాలకు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ నీటితొట్లు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



## మే డే స్ఫూర్తితో లేబర్‌కోర్టుకు వ్యతిరేకంగా పోరాడుదాం: సిఐటియు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రపంచ కార్మిక వర్గ చరిత్రను 1886 అమెరికాలోని చికాగో కార్మిక తిరుగుబాటు మలుపు తిప్పిందని గురువారం వెలిగండ్ల ప్రజా సంఘాల కార్యాలయము, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఇండియన్ గ్యాస్ అధినేత పత్తిపాటి యానాదిరావు, వీఆర్ఏ మండల నాయకులు అంజయ్య, మేడే జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడారు. జెండా ఆవిష్కరణలో మండల ఈవో ఏ అధ్యక్షులు అలేఖ్య, అంగనవాడి యూనియన్ నాయకురాలు రాయల రమాదేవి, పాఠశాల ఆయా నాయకులు భోగం చెన్నమ్మ, మరియమ్మ, గ్రామ సేవకుల మండల కార్యదర్శి భోగమువెంకటయ్య, స్రవంతి, కుకింగ్ కార్మికురాలు జి.నాగమ్మ, భవన నిర్మాణ కార్మికులు పీ.నారాయణ, చికెన్ మార్కెట్ శ్రీనివాస రావు, వివిధ కార్మిక సంఘ నాయకులు ఐరన్ షాప్ యజమానిఏ రంగస్వామి మెకానిక్ రాజేష్, స్పేర్ పార్ట్స్ షాప్ యజమాని నాసరయ్య, మోటర్ మెకానిక్ రంజాన్, బ్రిక్స్ కార్మికులు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యం



పంగులూరు, మేజర్ న్యూస్: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేస్తామని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు అన్నారు. గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. నూతనంగా ఎన్నికైన గ్రామపార్టీ అధ్యక్షులు వేల్పుల మరిదాసు, ఉపాధ్యక్షులు మేకపోతుల మోహన్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి కుక్కపల్లి నరేష్‌ను నియమించడం జరిగిందని వారి చేతుల మీద గాని పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, అద్దంకి ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపుల సుబ్బారావు, అద్దేపల్లి ఏసుబాబు, వేల్పుల జయప్రకాష్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు చింతల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## అమరావతి పున:నిర్మాణ వేడుకకు తరలిరావాలి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ ఈ నెల 2న జరగనున్న రాజధాని అమరావతి పున: నిర్మాణ వేడుకకు చీరాల నుంచి భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే మాలకొండయ్య పిలుపునిచ్చారు. చీరాల కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ హాజరయ్యే ఈ సభకు అన్ని ఏర్పాట్లు ప్లానింగ్‌తో చీరాల ప్రజలు తరలిరావాలని చెప్పారు. సభకు వచ్చే ప్రజలకు రవాణా, ఆహారం, మంచినీరు సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పార్టీ నాయకులంతా సమన్వయంతో పని చేయాలన్నారు. అంత పెద్ద సభ విజయవంతం కావాలంటే అధికార యంత్రాంగ మొక్కటే కష్టపడితే సరిపోదని పార్టీ నేతలు,కార్యకర్తలు కూడా భాగాస్వాములు కావాలన్నారు. ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్,మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ రసీద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సిద్ధి వెంకట బుచ్చేశ్వరరావు, గుద్దంటి చంద్రమౌళి, వీరభద్రయ్య, పురుషోత్తం టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల్లో వైయస్సార్ విగ్రహం వద్ద ఘనంగా ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను వైఎస్ఆర్ మండల మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహించారు. ముందు గా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.ఆర్ విగ్రహానికి పూల మాలతో నివాళులు అర్పించారు. వైఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పుట్టిన రోజు భారీ కేక్‌ను కటింగ్ చేసిన శుభాకాంక్షలు తెలియజేశారు. యర్ర గొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ కు శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్పిపి నాయకులు గుమ్మా యల్లేష్, యక్కం డి లింగారెడ్డి, రాంభూపాల్ రెడ్డి, లాలూ నాయక్, ఎంపీపీలు, జెడ్పి టిసిలు, సర్ప ంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, గృహసారధులు, వైసీపీలోని వివిధ విభా గాల అధ్యక్షులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి: వి.బాలకోటయ్య



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నాడు కార్మిక వర్గం పోరాడి ప్రాణ త్యాగం చేసి 8 గంటల పని దినాలు సాధించుకుంటే నేడు పాలకులు చట్టాలు మార్చుతూ పని గంటల పెంపుకు నంది పలుకుతున్నారని మేడే స్ఫూర్తితో హక్కుల సాధన కోసం కార్మిక వర్గం ఉద్యమించాలని సిఐటియు జిల్లా నాయకులు వి.బాలకోటయ్య కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. గురువారం 139వ మేడే సందర్భంగా గిద్దలూరు తాసిల్దార్ కార్యాలయం దగ్గర జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు టి.ఆవులయ్య అధ్యక్షత వహించారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు వి.బాలకోటయ్య మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక కార్మికుల, ప్రజల హక్కులను హరించివిస్తూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎస్ జై చంద్రారెడ్డి, వి.వెంక టేశ్వర్లు, అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎ.మున్నా, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జి.విశ్రాంతమ్మ, రాజమణి, స్వచ్ఛ భారత్ కార్మిక సంఘం జి.ఆనందరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మెప్మా ఆర్పి యూనియన్ నాయకురాలు డి.రూతమ్మ, ఎస్కే ఫాతి మా, ఎం.మురళి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పి.బాల గురవ య్య, ఎస్కే హుస్సేన్, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కుమ్మరాంకట్ట సమీ పంలో మెకానిక్ వర్కర్స్ యూనియన్, గిద్దలూరు నగర పంచాయతీ ప్రాంగ ణంలో నగర పంచాయతీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో ముఖ్య అతిథిగా గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని జెండాను ఆవిష్క రణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కార్మికులు, కర్షకులు, శ్రామికులు తమ శ్రమను ధారపోస్తూ దేశ, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వా ములుగా పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. ఉత్పత్తి, సేవారం గాలను బలోపేతం చేసే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధా నం. తిరిగి కార్మికుల, పేదల జీవితా ల్లో వెలుగు నింపుతుంది. మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక,కర్షక లోకానికి మేడే శుభాకాంక్షలు తెలి పారు. కార్మికులు సంక్షేమంతో వర్ధిల్లి నప్పుడే సమాజ ప్రగతి సాధ్యమ న్నారు. గిద్దలూరు నగర పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరి ష్కారానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కృషి చేసు_న్నారన్నారు. ఈ కార్యక్రమంలో గిద్ద లూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిష నర్ శ్రీనివాసులు, సీఐటీయూ నాయ కులు అవులయ్య, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, కార్మిక సంఘ నాయ కులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడివో



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎడమకల్లు గ్రామపంచా యతీ కత్తులువాని పల్లెలో జరుగుతున్న జరుగుతున్న అమృత సరోవర్ ఉపాధి హామీ పనులను గురువారం నాడు స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా రైతు పొలంలో జరుగుతున్న నీటి కుంట పని వివరాలను, పనికి వచ్చిన కూలీలను వారి మస్టర్ వివరాలు అడిగి తెలుసుకుని, సిబ్బందికి, కూలీలకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అలాగే వేసవిలో అందే ప్రత్యేకమైన కూలికి ఎంత మేరా పని చేస్తే గిట్టుబాటు కూలి కూలీలకు అందుతుందో అవగాహన కల్పించి, అందుకు సంబంధించిన కొలతలను కూడా వారికి అవగాహన పడేలా తెలియజేయాలని సూచించారు. కూలీలు కూడా సిబ్బంది చెప్పిన సూచనలను పాటించి నామమాత్రపు పనులు చేయకుండా గిట్టుబాటు కూలి పడేలా పనులను చేసుకోవాలని, ఏదైనా ఇబ్బంది ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురా వాలని సూచించారు. ప్రభుత్వం కూలీలకు గిట్టుబాటు ధర పడేలా తగు అవకాశం కల్పించినందున ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన కూలీలందరూ ఉపాధి హామీ పనులకు వచ్చి లబ్ధిని చేకూర్చుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు,క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు




బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మే డే సందర్భంగా బేస్తవారిపేట సెంటర్లో గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో బేస్తవారిపేట సిఐటియు మండల నాయకులు అబ్రహం సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా నాయకులు తోట తిరుపతిరావు సిఐటియు మండల కార్యదర్శి ఎస్‌కె అన్వర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులకు అందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందుకోసం ఈనెల 20వ తేదీన జరగబోయే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మొత్తం కార్మిక వర్గానికి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయటం జరిగింది. అనంతరం కార్మికులు మే డే శు భాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దూదేకుల కాసిం పీరా, ఎన్‌వి కూలింగ్ ఖాదర్ బాషా, గురునాథం, కాశయ్య, అమృత రాజు, యశ్వంత్, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై కార్మికులకు అవగాహన ఉండాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: కార్మికుల శ్రేయస్సు కోసం, చట్టాలపై కార్మికులు అవగాహన ఉండాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,కార్మిక శాఖ, గుడ్ హెల్ప్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు కార్మిక చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ప్రసంగిస్తూ కార్మికు హక్కుల పరిరక్షణ కోసం ఇ-నామినేషన్, ఇ-శ్రమ్ కార్డు, పీఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టాల గురించి కార్మికులు సమగ్రంగా తెలుసుకో వాలని కోరారు. ఇ-శ్రమ్ కార్డును, లేబర్ కార్డును ప్రతి కార్మికుడు తీసుకోవాలని,అప్పుడే వివిధ పథకాలు, బీమా వర్తిస్తుందని, లేబర్ కార్డు లేకపోతే పనికి కూడా అర్హత ఉండదని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుబ్బారాయుడు తెలి పారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్య ద్ షాహిద్ మహమ్మద్ మాట్లాడుతూ కార్మికు లకు ఎలాంటి న్యాయ సహాయం అవస రమైన కనిగిరి కోర్టులోని న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని కోరారు. కార్యక్రమం లో పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ప్రతినెల ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తూ పేదవాడికి ఇంట్లో కూటమి ప్రభుత్వం పండగ వాతావరణం నెలకొల్పుతుందని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. చీరాల పట్టణం 29, 3వ వార్డులతో పాటు వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ పెన్షన్ విషయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి లబ్దిదారుల జీవితాల్లో సంతోషం నిలిపిందన్నారు. ముఖ్యంగా దేశంలో ఏ రాష్టంలో లేని విధంగా అత్యధికంగా పెన్షన్లు అందజేస్తున్న ఏకైక రాష్టం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చెర్మన్ కౌతవరపు జనార్దన్ రావు, మున్సిపల్ చెర్మన్ జంజనం శ్రీనివాసరావు, కమిషనర్ అబ్దుల్ రసీద్, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ఉచిత వేసవి శిక్షణ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని శాఖా గ్రంథాలయ పాలకుడు డి.వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు మొదటగా పుస్తకములు చదివించి చదివిన కథను వినిపించడం జరిగినది. తదుపరి ఫ్యాకల్టీ ఎల్.శివ మంజుల స్పోకెన్ ఇంగ్లీష్ చెప్పడం జరిగింది. వారు ఒక్కొక్క విద్యార్థిని లేపి కొన్ని ప్రశ్నలు అడిగి వారి నుండి జవాబులు తీసుకొని ఇంకా బాగా నేర్చుకోవాలి అని చెప్పడం జరిగింది. ఈరోజు విద్యార్థిని విద్యార్థులు 30 మంది పాల్గొనడం జరిగింది. ఇందులో 4 సభ్యతములో తీసుకోవడం జరిగింది. ఈ ఉచిత వేసవి శిక్షణ తరగతులను అందరూ బాగా వినియోగించుకొని మేము ఇక్కడ నేర్పినటువంటివి నేర్చుకోనగలరని గ్రంథ పాలకుడు డి.వెంకటసుబ్బారెడ్డి తెలియచేశారు. ఇందులో భాగంగా ప్రతిరోజు ఎక్కువమంది విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

## సుందరయ్య భవన్‌లో మేడే జెండా ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సిపిఎం సీనియర్ నాయకులు వై సిద్దయ్య పిలుపునిచ్చారు. ప్రపంచకార్మిక దినోత్స వం మేడే సందర్భంగా గురువారం సుందరయ్య భవన్ ఆవరణలో సిపిఎం పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు వై.సిద్దయ్య ఆవిష్కరించారు. అనం తరం దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పేదల ఆశాజ్యోతి, అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 112వ జయంతి సందర్భంగా ఒంగోలు సుందరయ్య భవన్‌లో ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, కమిటి సభ్యులు బి.రఘురామ్, కంకణాల రమాదేవి, పి.కల్పన, సిపిఎం సీనియర్ నాయకులు గంధం నరసయ్య, జి.శేషయ్య, జి.శ్రీనివాసులు, ఎంఎల్‌వి ప్రసాద్‌రావు ఆఫీస్ కార్యదర్శి షేక్ అమీర్, కె.గురుస్వామి, జి.రవికుమార్‌లకు తిరుపతయ్య లక్ష్మీనారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందాం: ఎంఎల్ నారాయణ




ఒంగోలు, మేజర్‌న్యూస్:మేడే పర్వదినం సందర్భంగా సిపిఐ జిల్లా సమితి కార్యాలయం వద్ద సిపిఐ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది ముదివర్తి రాఘవరావు ఎర్రజెండాను ఆవిష్కరిం చారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ మాట్లాడుతు దేశానేడు సంక్లిష్ట పరిస్థితిలోఉన్నదని కార్మిక వర్గం మేడే స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాలని అన్నారు. అనంతరం నగరంలోని డిమార్ట్ సెంటర్, రిమ్స్ హాస్పిటల్, నెల్లూరు బస్టాండ్, బియస్‌యన్ యల్ కార్యాలయం, అద్దంకి బస్టాండ్ ముఠా కార్మిక సంఘం కార్యాలయం, ఆర్‌టిసి బస్టాడ్, ఎలక్ట్రికల్ ముఠా, బేవరేజస్ గూడౌన్ లవద్ద జెండాలు ఎగురావేశారు. అంతరం నగరంలో కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, సిపిఐ ఒంగోలు నగర సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాస్, యు. ప్రకాశరావు, యస్. డి. సర్దార్, కారుమూడి నాగేశ్వరరావు, ఐ. రామయ్య, నూనే మోహన్ రావు, బి.యస్.యన్. యల్ నాయకులు కె.అంజయ్య, బ్యాంక్స్ యూనియన్ నాయకులు పి.కె.రాజేశ్వరరావు, సుబ్బారావు, రాజీవు, యస్‌టి యు నాయకులు ఆదినారాయణ, ముఠా కార్మిక సంఘం నాయకులు సుభాన్ నాయుడు, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, వెంకట్రావు, పోలేరయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

## చీమకుర్తిలో ఘనంగా "మే డే" వేడుకలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మే డే సందర్భంగా సిఐటీ యు ఆధ్వర్యంలో చీమకుర్తి మండలం లో వివిధ రంగాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు జరిగినవి. గ్రానైట్, కంకర, మునిసిపల్, బిల్డింగ్, ట్రాన్స్ పోర్ట్ రంగం, ముఠా వర్కర్స్, ఎన్ఎస్‌పి వర్క్ చార్జడ్,ఫ్రూట్ వెండర్స్ రంగాల ఆధ్వర్యంలో జెండా అవిష్కరణ జరిగినవి ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న రోజు అంత ర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే జరుపుకుంటారు నేటి పాలకులు కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్స్‌గా యజమానులకు అనుకూలంగా తీసు కొస్తున్నారు దీనికి కార్మిక వర్గం వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు బి వీరాంజనేయులు, పల్లాపల్లి ఆంజనేయులు సిఐటియు నాయకులు పూసపాటి వెంకట్రావు మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో గ్రానైట్ వర్కర్స్ యూనియన్ నాయకులు బొడ్డు ఓబులేసు, డి.వాలేశ్వరావు, జి.అప్పల నాయుడు, పుల్లయ్య, ప్రసాదు, మస్తాన్ శేకర్ రెడ్డి, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు బి. ఆంజనేయులు, నాగరాజు వెంకయ్య,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి ఏడుకొండలు నరసయ్య, గోవిందు వెంకటేశ్వర్లు కోటేశ్వరరావు ఫ్రూట్ వెండర్స్ యూనియన్ నాయకులు జి ప్రసాదు, ఎం ఏడుకొండలు, ఏసుదాసు, కంకర ముఠా వర్కర్స్ యూనియన్ ప్రభుదాసు, ప్రభుదాసు, అంకయ్య లారీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఎం ఎలమందరెడ్డి, ఆచారి, ఎన్ఎస్‌పి వర్క్ చార్జ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మల్లికార్జున, అశోక్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నుగ్గు శ్రీను, వ్యవసాయకార్మిక సంఘం మండల అధ్యక్షులు సేలం ఆదినారా యణ, రైతు సంఘం మండల కార్యదర్శి కే చిన్న పరెడ్డి, కెవిపిఎస్ మండల కార్యదర్శి టి.రామారావు వివిధ రంగాల కార్మికులు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ప్రదర్శన జరిగింది ఫ్రూట్ వెండర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో మజ్జిగ పంపిణీ చేశారు వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.





## నేడు ప్రధాని మోడీ పర్యటన విజయవంతం చేయాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల ఆకాంక్షల ప్రజారాజధాని అమరావతి నిర్మాణపనుల పునఃప్రారంభం సందర్భంగా శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరగనున్న నిర్మాణ పనుల పునః ప్రారంభ కార్యక్రమానికి విచ్చేయుచున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనను మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య), ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు. కావున మండలంలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొనాలని బి.వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు కోరారు.

## పారిశుద్ధ పనులను స్వయంగా పరిశీలించిన కమిషనర్



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయితీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కేఎల్ఎన్ నారాయణరెడ్డి నగర పంచాయితీలో పారిశు ద్ధంపై ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా నిత్యం అనేక ప్రాంతాలను ఆయన స్వయంగా సందర్శించి, నాయకులు, ప్రజలతో మమేకమై అక్కడి పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం నగర పంచాయితీ పరిధిలోని కాటూరి వారి పాలెం ఎస్టి కాలనీ, నాయి బ్రాహ్మణుల వీధి, చిన్న బస్టాండ్, పెద్ద బస్టాండ్, ఆంజనేయస్వామి వీధులలో ఆయన నాయకులు, సిబ్బందితో కలిసి పారిశుద్ధ కార్యక్రమాలను పరిశీలించారు. ప్రజలు వ్యర్థాలను రోడ్లపై పడవేయకుండా, విధిగా చెత్త కుండీలలో వేయాలని సూచించారు. స్వచ్ఛ పొదిలి నగర పంచాయతీకి ప్రజలు సహకరించాలని కోరారు. తౌలుతఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు (ఎంపీ), టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## టంగుటూరులో మేడే దినోత్సవ వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని టంగుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం మేడే దినోత్సవం ఘనంగా జరి గింది. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు సిహెచ్ వెంక టేశ్వర్లు ఎర్రజెండాను ఎగురవేశారు. అనంతరం సిఐటియు నాయకులు జి శ్రీనివాస్, వి మోజెస్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికులు జరుపుకునే పర్వదినం మేడే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మక్కిన కోటేశ్వర రావు. పంచాయతీ కార్యదర్శి హరిబాబు. సిపిఎం నాయకులు ఎం యానాది టీ మల్లేష్. టిడిపి నాయకులు మధ్యలో వెంకటరావు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. టంగు టూరు టోల్‌ప్లాజా వద్ద టోల్ ప్లాజా కార్మికులతో సిపిఎం నాయకులు మోజెస్, రాము మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

## కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి బీసీ సంఘం నాయకుల హర్షం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు జనగణనలో కులగణన చేపట్టాలని, స్వాతంత్రం తరువాత తొలిసారి నిర్ణయానికి వచ్చినందుకు సంతనూతలపాడు నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు, మండల రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘ అధ్యక్షులు మద్ది లక్ష్మీనారాయణ, కార్యదర్శి కర్రేటి మోహనరావు హర్షం. వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిన్నిక శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ కె.రాఘవరావు, బీసీ సంఘం అధ్యక్షులు బలగాని ఆంజనేయులు, బత్తుల మల్లికార్జున్, దోమల పుల్లయ్య, చల్లా శ్రీనివాస్, బూచిరాజు అంజయ్య తదితరులు ఉన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా కుల గణనలో కులాల వారీగా, జనాభా ప్రాతిపదికన సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు, చట్టసభల్లో బి.సి., రిజర్వేషన్లు అనేకం సాధించవచ్చునని బీసీ సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## చీమకుర్తి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ధనేకుల

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్య దర్శులుగా ధనేకుల రమణయ్య, ఎస్ అంజిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్స్‌లో జరిగిన వాకర్స్ అసోసియేషన్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎస్.కె ఖాదర్ వలీ, జి శ్రీనివాసరావు, పి నారాయణరెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎస్.కె బుడిసా, చంద్రమౌళి, ఎస్‌కె షరీఫ్, కోశాధికారిగా గోగినేని గంగాధర్, గౌరవ సలహాదారులుగా ఎస్.కె శుభానిలను ఎన్నుకొన్నారు. కార్యవర్గం చేత వెల్లంపల్లి రంగారావు ప్రతిజ్ఞ ఈ సందర్భంగా నూతనంగా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఎస్ కే ఖాదర్ వలీ మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యం, ఐకమత్యం అనే నినాదంతో చీమకుర్తి వాకర్ అసోసియేషన్‌ను ఏర్పాటుచేయటం జరి గిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు అన్నదానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ మరియు రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి పుట్టినరోజు సందర్భంగా చీమకుర్తి మునిసిపల్ ఐదవ వార్డ్ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య ఆధ్వర్యంలో చీమకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా డాక్టర్ సాయి ప్రసాద్ (ఇ.ఎన్.టి.), డాక్టర్ దివ్య (పీడియాట్రిక్) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ హెడ్ నర్స్ విజయ లక్ష్మీ,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు జంగ్రాజుపల్లి ఆంజనేయులు మల్లవరపు సాయి, పాటిబండ్ల రవి, పాటిబండ్ల యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ అమరావతి రాక ఎందుకో ప్రభుత్వం చెప్పాలి

– కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీపతి ప్రకాశం –



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గత 11 ఏళ్ళుగా రాజధానికి సహాయం చేయకుండా చోద్యం చూస్తున్న దేశ ప్రధానిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత ద్రోహిగా తాము చూస్తున్నామని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఒక ప్రకటనలో తెలియజేశారు. గత పది ఏళ్ల కిందట రాజధాని భూమి పూజ పేరుతో మట్టి నీరు ఇచ్చి వెళ్లి నిధులు కేటాయించకుండా విభజన చట్టంలోని ఏ హామీ నెరవేర్చకుండా వైసీపీ ప్రభుత్వంలో మూడు రాజధానులు అన్నప్పుడు దేశ ప్రధాని చోద్యం చూశాడని రాష్ట్ర అభివృద్ధికి ఏమాత్రం సహకరించలేదని శ్రీపతి విమర్శించారు. మూడు రాజధానులు 30 రాజధానులు అనకుండా ఒకే రాజధాని అది అమరావతి అని పటిష్టమైన చట్టం తీసుకురావాలని రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం దగ్గర మోకరిల్లకుండా నిధులు సమృద్ధిగా కేటాయింపులు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. రాజధాని నీ పరిశీలించడానికి బయలుదేరిన మా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ని అడ్డుకోవడం అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయంపై బిజెపి అల్లరి మూకలు దాడి చేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఇది సిగ్గుమాలిన చర్యని ఈ సందర్భంగా తెలియజేశారు.

సూర్య www.suryaa.com





## పింఛన్ పంపిణీలో ఎమ్మెల్యే మాలకొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చల్లారెడ్డి పాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## 4న నాయీబ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నాయి బ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమం ఈనెల 4వ తేదీ ఒంగోలు నగరంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించబడుతుందని దానికి ఏర్పాట్లు మొత్తం కూడా పూర్తి చేయడం జరిగిందని వివాహ పరిచయ వేదిక కార్యదర్శి నాదెండ్ల రాఘవరావు అన్నారు. ఒంగోలు నగరంలోని సంఘ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగుసార్లు నాయి బ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక సందర్భంగా అనేకమంది తెలుగు రాష్ట్రాలతో పాటుగా కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి పాల్గొని జంటలు అయ్యారని అన్నారు. అయితే వివాహ పరిచయ వేదిక కూడా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు ప్లస్ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి నాయి బ్రాహ్మణ సోదరి సోదరీమణులు పాల్గొంటున్నారని వారికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లాలోని నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పి. మధుబాబు, వివాహ పరిచయ వేదిక అధ్యక్షులు పాతపాటి మధు, ఎం. వెంకటరావు, గుంటూరు ఆదయ్య, సురేష్, వెంకట్రావు పాల్గొన్నారు.

## మేడే వేడుకలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: బస్టాండ్ సెంటర్లో ఆటో యూనియన్ నాయకులు భాస్కరరావు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఐద్వా జిల్లా నాయకులు కె.రమాదేవి మాట్లాడారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులు హరించి కేంద్రంలో మోడీ బిజెపి ప్రభుత్వం లేబర్ కోడులు కార్మికులపై బలవంతంగా ఉండటానికి ప్రయత్నం చేస్తుంది. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య, పి ఏడుకొండలు మరియమ్మ సుజాత వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ప్రజలంతా ఆనందం

ఇచ్చిన హామీల ప్రకారం పథకాలు అమలు - 47 డివిజన్‌లో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల





ఒంగోలు, మేజర్‌న్యూస్: మాటకు కట్టుబడే ప్రభుత్వం మాది అని శాసనసభ్యులు దామచర్ల జనా ర్ధన్ అన్నారు. గురువారం ఉదయం ఒంగోలు నగరంలోని 47వ డివిజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ స్వయంగా పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణి చేశారు.

ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయకత్వంలో పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఉదయం 7గంటల నుండే పంపిణి చేశామ న్నారు. వృద్ధాప్య, వితంతు పింఛన్ దారులకు రూ. 4వేలు, వికలాంగులకు రూ. 6వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టిడిపి కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.






# జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ప్రజలకు తాగు నీటి సమస్య రాకుండా చూడాలి

అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందించాలి

అధికారుల సమీక్షలో జోనల్ ఇన్‌చార్జ్ అధికారి ఎం.టి.కృష్ణబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల ఆకాంక్షలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆశయాలకు అనుగుణంగా జిల్లాను అభివృద్ధి చేయడంపై అన్ని శాఖలు మరింత దృష్టి పెట్టాలని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇంచార్జి అధికారి ఎం.టి కష్ణబాబు పిలుపునిచ్చారు. గురువారం ప్రకాశం భవనంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లాలో అమలవుతున్న తీరు, వాటి పురోగతిపై ఈ సందర్భంగా ఆయన సమీక్షించారు. ఆయా శాఖల వారీగా సాధించిన పురోగతిని జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టరు ఆర్. గోపాలకృష్ణ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సామాజిక పెన్షన్‌లు, వికలాంగ పెన్షన్‌ల వెరిఫికేషన్‌బీ దీపం-2 సోలార్ విద్యుత్ రక్షిత మంచినీటి సరఫరా వేసవిలో ఎదురయ్యే సవాళ్లు - పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు పి-4 అమలు మీ కోసం అర్జీలు - రీ ఓపెన్ కేసులబీ ఆడిట్‌బీ రిసర్వే - పైలెట్, ఫేజ్ - 2 పురోగతి హౌసింగ్ ఉపాధి హామీ పథకాలపై ఈ సమావేశంలో ప్రధానంగా ఆయన చర్చించారు. వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా సరఫరా చేయడంతోపాటు నీటి నాణ్యత కూడా ముఖ్యమని చెప్పారు. ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన పల్లె పండుగ పనుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం నుంచి విడుదల అయ్యేలా చూస్తానని ఈ సందర్భంగా అయన చెప్పారు. జిల్లా జీడిపి 15 శాతం ఉండేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన కాన్ఫరెన్స్‌లో కలెక్టర చెప్పినందున ఆ దిశగా అన్ని శాఖలు దృష్టి సారించాలని కృష్ణ బాబు దిశా నిర్దేశం చేశారు. అభివృద్ధి, ర్యాంకుల విషయంలో జిల్లాలు పోటీ పడాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన అని, ప్రకాశం జిల్లాను మెరుగైన స్థానంలో నిలపాల్సిన భాధ్యత అన్ని శాఖలపైనా ఉందన్నారు. ఈ దిశగా బలం, బలహీనతలను గుర్తెరిగి లక్ష్యానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రకాశం జిల్లా ఆర్ధిక అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్వో బి. చిన ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టరు సహదిత్ వెంకట త్రివినాగ్, సిపివో వెంకటేశ్వర్లు, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కస్తూరిబా జూనియర్ కాలేజీ నూతన భవనానికి శంకుస్థాపన



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక జువ్వలేరు గ్రామ సమీపంలో రూ. 1.49 కోట్ల సమగ్ర శిక్ష అభియాన్ నిధులతో నూతనంగా నిర్మించనున్న కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కాలేజీ భవన నిర్మాణానికి గురువారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి తో పాటు పలువురు నాయకులకు కాంట్రాక్టర్లు బొచ్చు వెంకటేశ్వర్‌రెడ్డి, ఆవులూరి ఎలమందలు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు బాలికల సర్వతో ముఖాభివృద్ధికి సోపానాలుగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఈ ఈ భాస్కర్ బాబు, డిఈ టీవీ రమణయ్య, ఏఈ సయ్యద్ ముజీబ్, నగర పంచాయతీ కమిషనర్ కేవెల్ఎన్ నారాయణరెడ్డి,నగర పంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీరావు, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు,మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని రామిరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, ఏపీ మెడికల్ కౌన్సిలింగ్ నెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య, జిల్లా కార్యదర్శి ఎర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, ఉప్పలపాడు సొసైటీ అధ్యక్షులు ఉలవ గోపి, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మండల తెలుగు యువత కార్యదర్శి పోపూరి నరేష్ బాబు, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ ఎం భాష, చినారికట్లసొసైటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి,టిడిపి నాయకులు కల్లూరి సోమయ్య, తానికొండ వెంకట్రావు, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు,మద్దిరాల నరసింహారెడ్డి, మహిళా నాయకులు సోమిశెట్టి శ్రీదేవి, కిరణ్ మై, వీరిశెట్టి సురేష్, షేక్ మంగాపురం కాశిం, ముని శ్రీను, కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత కుట్టుమిషన్, కంప్యూటర్ శిక్షణ ఉపాధి పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: యువత ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం కనిగిరి పట్టణంలోని స్థానిక అమరావతి గ్రౌండ్స్ టీడీపీ కార్యాలయంలో సీడప్ స్కిల్ కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్,కంప్యూటర్ శిక్షణ ఉపాధికి సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. పూర్తి వివరాలు కొరకు 9063678906, 9063678907 ఈ నంబర్లను సంప్రదించాలని సీడప్ స్కిల్ కాలేజీ వారు కోరారు. టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వా రంగ సాయి యాదవ్, సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, ముువ్వా రంగ, కూడలి రోశయ్య, పెన్నా గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలున్నంత వరకు పోరాటం ఆగదు: మేకల ప్రసాద్

బాపట్ల, మేజర్‌న్యూస్: సమస్యలు ఉన్నంత కాలం ప్రజలు పోరాడుతూనే ఉంటారని సి.పి.ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి మేకల.ప్రసాద్ అన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నాటి నుండి ఉద్యోగ కల్పనలో విఫలమైంది. స్కిల్ ఇండియా, స్టార్ట్ అఫ్ ఇండియా, స్టాండ్ ఆఫ్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా పేరుతో ప్రజలను ఆకర్షించే ఎన్ని నినాదాలు ఇచ్చిన దేశంలో ప్రజలకు ఒరిగినది ఏమీ లేదని అన్నారు. భారతదేశంలో బడా పారిశ్రామిక వేత్తలు జాతీయ బ్యాంకుల నుండి తీసుకున్న 22 లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసిన ఘనత దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దే అని అన్నారు. అలాగే దేశంలో శ్రమజీవులకు, వివిధ చేతి వృత్తుల వారికి,




చిరు వ్యాపారులకు, మినీ కిరాణా వ్యాపారులకు, ఇతర చిన్న వ్యాపారులకు, వ్యాపారాల నిమిత్తం, జీవనోపాధి నిమిత్తం జాతీయ బ్యాంకులు, ప్రైవేట్, వివిధ ఫైనాన్స్ సంస్థలు ఇచ్చిన అప్పులను బడా పారిశ్రామికవేత్తలకు రద్దు చేసిన విధంగానే వీరి అప్పులను కూడా రద్దు చేసి వీరిని ఆదుకోవాలనీ వీరిని ఆత్మహత్యల వైపు పురిగొల్పవద్దని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ బాపట్ల నాయకులు పి. పోలమ్మ, బాపట్ల మండల అధ్యక్షులు కొండ.అన్నమ్మ, బాపట్ల డివిజన్ కార్యదర్శి ముప్పల.పల్లవి, ఏ ఐ కె యమ్ యస్ అధ్యక్ష కార్యదర్శులు బి.లాజరు,యమ్.విల్సన్ సహాయ కార్యదర్శి షైక్. అజిత, పి ఓ డబ్ల్యు నాయకులు పి లక్ష్మి,పి.వెంకటేశ్వరమ్మ, షైక్ . నిల్ఫర్, బాపట్ల డివిజన్ ఐ ఎఫ్ టీ యు అధ్యక్షులు సయ్యద్.హాఫీజుల్ల, కార్యదర్శి భరత్ ,సహాయ కార్యదర్శి వి.విజయ్, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు సయ్యద్.నాగూర్ బీ, ఇంటి పని, వంట పని కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు షైక్.ఆబిద సూర్భాషా. బీబీజాన్, బాపట్ల డివిజన్ అరుణోదయ అధ్యక్ష కార్యదర్శులు యమ్.సుధారాణి,జి.మరియ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని సభను జయప్రదం చేయాలి: బంగారుబాబు




బాపట్ల మేజర్ న్యూస్: నేడు అమరావతిలో జరగనున్న రాజధాని పునః ప్రారంభ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సభకు జిల్లా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు బాపట్ల జిల్లా భాజపా అధ్యక్షుడు కొండముది బంగారు బాబు. బాపట్ల పట్టణం పట్టణ నగర్ మొదటి లైన్ భాజపా జిల్లా కార్యాలయంలో బిజెపి బాపట్ల జిల్లా అధ్యక్షులు కొండముది బంగారు బాబు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం లో ఆయన మాట్లాడుతూ అమరావతిలో జరుగు అమరావతి పునః ప్రారంభ కార్యక్రమానికి విచ్చేయుచున్న మోడీ సభకు వేలాదిగా తరలిరావాలని బాపట్ల జిల్లా ప్రజానీకానికి, బిజెపి కార్యకర్తలు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఏపీ రాజధాని నుంచి లక్ష కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రత్యక్ష, పరోక్షంగా ప్రారంభోత్స కార్యక్రమం జరుగుతుంది కనుక ప్రజలు సభలో పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మణి యాదవ్, బాలనారాయణ, కొండారెడ్డి అనిల్, కాకర్ల శ్రీ వెంకటేశ్వర రావు, కొర్రా వెంకట రామకృష్ణ, ఫణి పాల్గొన్నారు.




## ప్రతి రైతు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండలం వేమూరు గ్రామంలో భుసార పరీక్షల రైతులకు అవగాహన కల్పించారు.మండల వ్యవసాధికారి చందవో లు సునీత ఆధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమము బాపట్ల రైతు శిక్షింగా కేంద్రం ఎ.డి.ఎ సయ్యద్ అక్తర్ హుస్సేన్ మాట్లాడుతూ రైతులు ప్రతి మూడు పంటల తర్వాత తప్పకలిగి భూసార పరీక్షలు చేయించుకొని భూసార కార్డు సిఫార్సు మేర ఎరువులు వాడకం చెయ్యాలని సూచిం చారు. వ్యవసాధికారిణి చందవోలు సునీత మాట్లాడుమా రైతులు భూసార పరీక్షలు చేయించి ఎరువులు వాడటం వలన రైతులు ఖర్చు తగ్గించు కొని అతిక దిగుబడులు పొందాలని తెలిపారు.రైతులకు పచ్చిరొట్ట పైరు మరియు సూక్ష్మ పోషకాల గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమ లో వి ఎ ఏ ప్రమీల,అరవింద్,మరియు రైతులు పాల్గొన్నారు.

## గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని అంబేద్కర్ భవనంలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎస్టీ కమిషన్ నెంబర్ వాద్యజ శంకర్ నాయక్ ఏరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ మోహన్ కుమార్ ధర్మ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎంతమంది నేతలు మారినా గిరిజనుల తలరాతలు మారలేదు అన్నారు. గిరిజన సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం విస్మరించింది. గిరిజన ప్రాంతాల్లో తాగునీరు సాగునీరు విద్యా వైద్యం అభివృద్ధి పరచటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు. మైదాన ప్రాంతంలో ఎనిమిది జిల్లాలలో సుమారు 15 లక్షల మంది గిరిజ నులు ఉండగా గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ లేకపోవడం శోచనీయం, ప్రతి నియోజకవర్గంలో 2000, 3000 జనాభా ఉన్న అగ్రకులాలకి అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు కేటాయిస్తున్నారు. 10,000 నుండి 40,000 జనాభా ఉన్న కూడా ఎస్టీలకు సీట్లు కేటాయించలేదు. 2026 సంవత్సరంలో డి లిమిటేషన్ లో నియోజకవర్గల పునః విభజన జరుగుతున్నది. ఎస్టీలకు జిల్లా యూనిట్ గా తీసుకొని ఎస్టీలకు సీట్లు కేటాయించాలని కోరారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి గిరిజన చైతన్యం కల్పిస్తామని లక్షలాది మందితో సభలు సమావేశాలు జరుపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన నాయకులు బి కిరణ్, బాలిగ బ్రహ్మయ్య, దేవర ఎబినేజర్ స్వామేల్, శ్రీనివాసరావు, దేవరకొండ రాము, వల్లాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో మే డే ఉత్సవాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఐకమత్యమే కార్మికుల బలమని కార్మికులు సంఘటితంగా పోరాడితే వారి హక్కుల సాధన సాధ్యమని బాపట్ల వ్యవసాయ కళాశాల ఇంచార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ ఎస్.ఆర్. కోటేశ్వరరావు అన్నారు. వ్యవసాయ కళాశాలలో టైం స్కేల్ వర్కర్స్ యూనియన్ చే నిర్వహించబడిన ప్రపంచ కార్మిక దినోత్సవ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎనలేనిదని వారి సేవలను కొనియాడారు. మే డే స్ఫూర్తితో విశ్వవిద్యాలయ కార్మికులు అకుంఠిత దీక్షతో తమ సేవలను అందిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.తొలుత మే డే పతాకాన్ని ఆవిష్కరించారు. ఉద్యోగ విరమణ పొందిన 14 మంది కార్మిక సోదరులకు ఈ సందర్భంగా ఘన సన్మానాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ టైం స్కేల్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ సిహెచ్.బాబు ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి బి. అరవింద్, లైబ్రేరియన్ డాక్టర్ టి. శ్రీనివాసరావు, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జి సిబిటియు బాపట్ల యూనియన్ సభ్యులు కె. గంగయ్య, కె. రవి కిరణ్ పలువురు టైం స్కేల్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా మేడే సంబరాలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని పెయింటర్స్ కాలనీలో తాపీ వర్కర్స్ యూనియన్ కమిటీ హాల్ నందు తాపీ కార్మిక సోదరులు ఘనంగా మే డే సంబరాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఇద్దరు సీనియర్ తాపీ మేస్త్రులను కొటికలపూడి నాగయ్య, మహమ్మద్ ఫక్రుద్దీన్ లను దుశ్శాలువులతో ఘనంగా సత్కరించారు. ఈ సభలో అధ్యక్షులు ఎం. కృష్ణారెడ్డి గౌరవాధ్యక్షులు షేక్ మస్తాన్వలి, ఉపాధ్యక్షులు ఉప్పల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గౌరు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి దబ్బకూటి ఏడుకొండలు, కోశాధికారి స్వర్ణాల శ్రీనివాసరావు, యూనియన్ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

## నిరసన తెలిపిన బార్ అసోసియేషన్ సభ్యులు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఉగ్రవాదుల పాశవిక మారణకాండ కు నిరసన జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాశ్మీర్ లోని పెహల్గామ్‌లో అమాయకులైన భారతీయ పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక మారణకాండ కు నిరసన తెలియజేస్తూ గురువారం బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు ప్రధాన ద్వారం వద్ద ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంచర్ల అవినాష్ నాయకత్వం వహించాడు. అవినాష్ మాట్లాడుతూ ఉగ్రవాదుల హత్యాకాం డను తీవ్రంగా ఖండిస్తూ, సదరు ఉగ్రవాదులపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాదాన్ని సమూలంగా రూపుమాపాలని డిమాండ్ చేస్తూ, మరణించిన వారికి బార్ అసోసియేషన్ తర పున సంతాపం తెలియజేస్తూ 01-05-25,02-05-25 కోర్టు విధులను బహిష్కరి స్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్, సీనియర్ న్యాయవాదులు జెడ్ భాషా, డి. భాస్కరరావు, వై.నరేష్, ఉపాధ్యక్షుడు కె.రవి, ప్రధాన కార్యదర్శి సి. హెచ్ రామాంజ నేయులు, ఐ. నరేష్, డి. ఫిలిప్, లేళ్ల శ్రీనివా సరావు, కంచర్ల రవిబాబు, నాగమోహిని, మాధురి, తోట రామాంజనేయులు, స్టాన్లీ విమల్ కుమార్, డి. కిషోర్, బండి రామ్మూర్తి, తాత వెంకటేశ్వరరావు, గ్రంధి సాంబశివరావు, ఏసుబాబు, గవిని శ్రీనివాసరావు, నాగ ప్రసాద్, మాన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి: తన్నీరు సింగరకొండ



బాపట్ల, మేజర్‌న్యూస్: మే డే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ కోరారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం 139 వ మే డే సందర్భంగా గురువారం జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సిపిఐ బాపట్ల జిల్లా కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని ఎగరవేశారు. జమ్ములపాలెం ఫ్లైఓవర్ ఆవరణలో కామ్రేడ్ ముత్తిరెడ్డి బాల నాయుడు స్మారక స్తూపం వద్ద ఏఐటియుసి పతాకాన్ని ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరకొండ మాట్లాడుతూ 8 గంటల పని కావాలని, బానిసత్వం నుండి విముక్తి కావాలని, పెట్టుబడిదారీ ఆర్థిక దోపి డీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడి హక్కులు సాధించుకు న్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం ప్రైవేటు పరం చేస్తూ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని, కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తూ గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంచుతూ పేద మధ్య తరగతి వర్గాల పై మోయలేని భారం బీజేపీ ప్రభుత్వం వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ బాపట్ల నియోజకవర్గ కార్యదర్శి బిక్కి రామకృష్ణారెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ముఠా యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ చేసిన పాపారావు

దర్శి, మేజర్‌న్యూస్: పేదలు ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్న సరే సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఒక్కొక్కటిని చంద్రబాబు అమలు చేసుకుంటూ వస్తున్నట్లు మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. దేశంలో అత్యధిక పెన్షన్‌లు మన రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. పెన్షన్ల పంపిణిని పండుగలా నిర్వహించారు. పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పాపారావు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, దారం సుబ్బారావు, యాదగిరి వాసు, సంఘ



తిరుపతి రావు, నారపు శెట్టి మధు, కౌన్సిలర్ వలి బాబు, శోభారాణి, బెల్ల శ్రీనివాసరావు, ఇత్తడి దినకర్, ఊరుబిండి మధు, కోటయ్య, చిన్న కాశం, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# కుల జనగణన అమలు శుభ పరిణామం: మేధా శీను



బాపట్ల మేజర్ న్యూస్: సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వము వచ్చే జనాభా లెక్కలలో కుల జనగణన కూడ లెక్కిస్తామని ఆమోదం తెలుపుట పట్ల హర్షం వ్యక్తం చేశారు బీసీ నాయకులు. సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు బీసీ నాయకులతో కలిసి కేకు కోసి సంతోషాన్ని పంచుకున్నారు. మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వం 1881 నుండి 1931 వరకు నిర్విరామముగా జనాభా లెక్కల తో పాటు కుల జనగణన జరిగినట్లు 1941 లో రెండో ప్రపంచ యుద్ధం వలన కుల జన గణన ప్రక్రియ ఆగినట్లు తెలియజేశారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కేవలం ఎస్సీ, ఎస్టీ కులములు మాత్రమే లెక్కిస్తూ మిగతా ఓసీ బిసిలను కలిపి లెక్కిస్తున్నారు. నేతాజీ ములాయం సింగ్ యాదవ్, లల్లు ప్రసాద్ యాదవ్, శరద్ యాదవ్, బీపీ మండల్. ఇటీవల కాలంలో అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, స్టాలిన్ తదితర బీసీ నాయకులు 90 సంవత్సరాల క్రితం చేపట్టిన సమాచారం ఆధారంగా నేటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాతిపదికగా చేపట్టడం ఏ విధంగా సమంజసం అని ప్రశ్నిస్తూ ఉన్నారు భారతదేశంలో కుల జనగణనకు సంబంధించిన వివిధ ఘట్టాలను వివరించే కుల జనగణన భారతదేశము కరపత్రమును ఆవిష్కరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఒకసారి ఎస్ ఇ సి సి 2011 చేపట్టి ప్రక్రియ సరిగా జరగలేదని సమాచారం పబ్లిష్ చేయలేదు అటువంటి పరిస్థితి రాకుండా ఎన్డీఏ ప్రభుత్వము కుల జన గణన అమలు జరిపి ఓబీసీ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాలనే ఆశా భావాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విలియం బూత్ కాలేజీ ప్రిన్సిపాల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జెట్టి జోసెఫ్, బీసీ బహుజన బడుగు బలహీన వర్గాల నాయకులు గండికోట వెంకట్రావు, కాండ్రు శరత్ కుమార్, బోయిన సూరిబాబు, కొమ్మన బోయిన ఫణి కుమార్, ఎర్రాకుల వాసు, దర్శి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ కోచింగ్ క్రీడలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ రాజేశ్వరి సూచనలతో సమ్మర్ వాలీబాల్ కోచింగ్ క్యాంప్, పవర్ లిఫ్టింగ్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభించినట్లు ఫిజికల్ డైరెక్టర్ తుల్లిబిల్లి అశోక్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ సమ్మర్ క్రీడలు ఆటల వలన విద్యార్థులకు ఆరోగ్యంతో పాటు శారీరక దారుఢ్యం, మానసిక వికాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఈ సమ్మర్ క్రీడలకు కోచింగ్ జూన్ 10 వరకు ఉంటుందని చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడలలో అత్యున్నత స్థాయికి ఎదగాలని అశోక్ బాబు మండలంలోని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## ఘనంగా మేడే వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఐటియుసి జెండాను జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్, సిఐటియు జెండాను జిల్లా నాయకులు పిసి కేశవరావు ,యుటిఎఫ్ జెండాను సీనియర్ నాయకులు వి.మాలకొండారెడ్డి, ఎలక్ట్రికల్ 1104 యూనియన్ జెండాను ఒంగోలు ప్రాంతీయ అధ్యక్షులు సిహెచ్ హరికృష్ణ వారి కార్యాలయాల వద్ద ఆవిష్కరించారు. ఏఐటియుసి, సిఐటియుల ఆధ్వర్యంలో కార్మికులు జెండాలను చేతబుని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రపంచంలో అంతిమ విజయం శ్రామిక వర్గాలదేనని పెట్టుబడి దారి వర్గం తన ఉనికిని కోల్పోతుందని అన్నారు. ఎంతో మంది కార్మికుల బలిదానాల ఫలితంగా నేడు కార్మిక, శ్రామిక, కర్షక వర్గాలకు 8 గంటలు పనిదినంగా కల్పించడం జరిగిందన్నారు .పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఏఐటియుసి నాయకులు జిపి రామారావు, పి.మోహన్, నాసర్ వలి, సీఐటీయూ నాయకులు మీగడ వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణమూర్తి, 1104 యూనియన్ నాయకులు జి.రమేష్, కృష్ణ కుమార్, అనంతయ్య, హరీష్, భవానీ శంకర్, యుటిఎఫ్ నాయకులు టి.రమణారెడ్డి, డి.రాము, షేక్ ఖాజా రంతుల్లా, పి.నరసింహం, బి.రుషేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మే డే వేడుకల్లో ఆమంచి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం సెంటర్లో ఏర్పాటు చేసిన పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన మేడే కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించిన ప్రసంగించిన చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ఆయన కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం సైనికులు అన్నదాతలుగా రైతులు, శ్రమ శక్తితో కార్మికులు మన దేశ అభివృద్ధికి నిరంతరం శ్రామిస్తున్నారని కనుక అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు తమ్మినేని రాఘవ, వద్దే శేషయ్య, షేక్ సుభాని, అక్కల నాగార్జున రెడ్డి, కత్తుల నాగభూషణం, గంటా చంద్ర, షబ్బీర్, కార్మికులు పాల్గొన్నారు.

## కార్మిక దినోత్సవ వేడుకల్లో మితికేల గురవయ్య



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం ఒంగోలు లోని జిల్లా వైసిపి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మండలంలోని డిజిపేట పంచాయతీ ఒబ్బిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఎంపిటిసి, జిల్లా వైయస్ఆర్‌టియుసి అధ్యక్షుడు మితికేల గురవయ్య ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ కార్మిక సంఘం జిల్లాఅధ్యక్షుడు మితికేల గురవయ్య, పలువురు నాయకులు మేడే జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గురవయ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పరిపాలనలో కార్మికుల సంక్షేమానికి ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చినట్లు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కార్మికులను, ప్రజాసమస్యలను పట్టించుకోకుండా ఎన్నికల ముందు హామీలుఇచ్చి అమలుచేయకుండా కార్మికుల సంక్షేమం వైసిపి ప్రభుత్వంతో సాధ్యమని కార్మికులు ప్రజలు వైసిపికి అండగా నిలబడిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, జూపల్లి ప్రభాకర్, మితికేల గురవయ్య, పలువురు నాయకులు, కార్మికులు, అభిమానులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ చేసిన ఎంపీడీవో



కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలో సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీని గురువారం స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎడమకల్లు, దద్దవాడ, కొమరోలు గ్రామపంచాయతీలలో పలువురు పెన్షన్ దారులకు ఆయన చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సిబ్బందికి ఆయన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. స్కానర్ సమస్య, సర్వర్ సమస్య ఉన్న సిబ్బంది వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి ప్రత్యామ్నాయ మార్గం ద్వారా పెన్షన్ దారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, అలాగే సాయంత్రం లోపు 100శాతం పంపిణీ జరిగేలా పంచాయతీ కార్యదర్శులు సిబ్బందిని అప్రమత్తం చేయాలని తెలియజేశారు.

## నేడు దాచూరి రామిరెడ్డి స్మారకోపన్యాస సభ



దర్శి, మేజర్‌న్యూస్: స్థానిక యు.టి.ఎఫ్ భవన్ వద్ద మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు దర్శి డివిజన్ పక్షాన శుభాకాంక్షలు తెలియ జేసి యు.టి.ఎఫ్ నిర్మాత, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ దాచూరి రామిరెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా దర్శి డివిజన్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా శాఖ పక్షాన స్మారకోపన్యాస సభను నిర్వహిస్తున్నామని జిల్లా కార్యదర్శులు మీనిగ శ్రీను, టి.రాజశేఖర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శికె. ఎస్.ఎస్ ప్రసాద్ వస్తున్నారని ఈ సభలో విద్యారంగ పరిణామాలు, 2025 బదిలీల చట్టం, రాజ్యాంగం ఎదుర్కుంటున్న సవాళ్లు అనే అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం, దాచూరి ఉపాధ్యాయ ఉద్యమానికి చేసిన సేవలను స్మరించుకోవడం మొదలైన అంశాలపై వివరించడం జరుగు తుంది కావున దర్శి డివిజన్ పరిధిలోని ఉపా ధ్యాయులు ఈ కార్యక్రమానికి తరలి రావాలని ఉదయం 9 గం.ల పాత కోర్టు ఆవరణ లో దాచూరి పేరు మీద దర్శియు. టిఎఫ్ డివిజన్ తరపున చలివెంద్రం ఏర్పాటు చేస్తున్నామని తదుపరి గడియార స్తంభం వద్ద గల పీజీఎన్ కాంప్లెక్స్‌లో స్మారకోపన్యాస సభ జరుగుతు ందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, ప్రధాకా ర్యదర్శి పి.ఖాసిం, కోశాధికారి కె.రామారావు, గౌరవ అధ్యక్షులుఎం.యలమందారెడ్డి, కార్య దర్శి విజయ్ భాస్కర్, కె.రోశయ్య, రామాంజ నేయులు, వీరాంజనేయులు, సీనియర్ బాధ్యులు వి.రామిరెడ్డి, ఎం.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా తరగతులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శాఖా గ్రంథాలయం గిద్దలూరులో వేసవి శిక్షణ తరగతులు కథలు, ఆటపాటలు, డ్రాయింగ్, యోగా చెస్, క్యారమ్స్, సంగీతం క్లాసులతో విద్యార్థులందరికీ కూడా నేర్పించడం జరిగింది. దేశభక్తి గీతాలు పద్యాలు పిల్లలు కథలు చదివి సమీక్షించడం జరిగింది. పిల్లలు ఎంతో ఆసక్తితోను ఈ కార్యక్రమాలలో పాల్గొంటూ తమ తోటి స్నేహితులను కూడా ఈ శిక్షణకు తీసుకొని రావడం జరిగింది పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## వజ్రోత్సవ వేడుకల్లో విద్యార్థులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లా లామ్ ఆచార్య యన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ వేడుకల్లో మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు వివిధ రకాల పోటీల్లో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొని వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రముఖుల అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కదిరిబాబురావు వ్యవసాయ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో తూర్పు గంగవరం మోటర్ ఫీల్డ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా వర్కర్స్ యూనియన్ అందరూ గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. జెండా ఎగరవేసి కేక్ కటింగ్ చేసి మే డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తూర్పు గంగవరం మోటార్ ఫీల్డ్ వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా షేక్ హుసేన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఘనంగా మే డే వేడుకలు




మార్కాపురం, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం మే 'డే' వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏఐటీయూసి రాష్ట్ర నాయకులు అందే నాసరయ్య, జిల్లా కార్యదర్శి ఎస్ కె కాశిం ల ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో కార్మిక జెండాలను ఆవిష్కరించడం జరిగింది. స్థానిక పూల సుబ్బయ్య కాలనీ, పాత బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, ఎల్ఐసి ఆఫీస్ ఏరియా, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఏరియా, పాత కూరగాయల మార్కెట్ సెంటర్, ఆర్టీసి డిపో, మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్, మార్బుల్ టైల్స్ అండ్ వర్కర్స్ తదితర ఏరియాలలో కార్మిక జెండాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అందే మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం జరిపిన పోరాటంలో భాగంగా చికాగో నగరంలో రక్తాన్ని చిందించి రోజుకు 8 గంటల పనిదినాన్ని సాధించుకున్న సందర్భంగా మే 'డే' ను పండుగగా చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన గుర్తు చేశారు. కార్మికులు ఎంతో కష్టపడి సాధించుకున్న హక్కులను కాలరాసే విధంగా నేడు బిజెపి పాలకవర్గం కుట్ర పన్నుతుందని విమర్శించారు. జిల్లా ఏఐటీయూసీ సెక్రెటరీ ఎస్‌కె కాశిం మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా మోడీ హయాంలో కార్మిక రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి చిత్తారి పెద్దన్న,పార్టీ నాయకులు ఎం. వెంకయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వై.వెంకట రెడ్డి, పండ్ల వ్యాపారుల అసోసియేషన్ నాయకులు రంగస్వామి, లాయర్ కడియం రామయ్య,తదితరులు పాల్గొన్నారు.



## వీరయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి, ఎమ్మెల్యేలు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి హత్యకు గురై మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని గురువారం బాపట్ల పార్లమెంట్ ఎంపి తెనేటి కృష్ణప్రసాదు,



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, సంతనూతల పాడు శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్ తదితరులు పరామర్శించి వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా టిడిపి అండగా ఉంటుందని తెలిపారు. వారి వెంట టిడిపి మండల అధ్యక్షులు తేళ్ళ మనోజ్ కుమార్, ఈదర వెంకట కృష్ణారావు, మండవ జయంత్ బాబు, ఇంటూరి శ్రీనివాసరావు, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నేడు ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలి



బల్లికురవ, మేజర్‌న్యూస్: నేడు అమరావతిలో జరిగే ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం బల్లికురవ మండలం బల్లికురవ గ్రామంలో అధికారులు,ప్రజా ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ, టీడీపీ మండల అధ్యక్షుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తెదేపా నేతలు పాల్గొన్నారు.

## అమరావతికి తరలిరావాలి: మన్నేపల్లి కార్తీక్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విశ్వవ్యాప్త నగరంగా రాష్ట్రరాజధాని నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో శుక్రవారం భారతప్రధాని నరేంద్రమోడీ చేతులమీదుగా అమరావతి నిర్మాణ పునఃప్రారంభం చేపడుతున్న సందర్భంగా అమరావతికి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు అభిమానులు తరలిరావాలని మండల కేంద్రమైన సిఎస్ పురం గ్రామపంచాయతీ వార్డుమెంబర్, తెలుగుదేశం యువనాయకులు మన్నేపల్లి కార్తీక్ నాయుడు మండల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్రరాజధాని అమరావతిని ఆధునిక సాంకేతికంగా అభివృద్ధి చేసి ప్రపంచానికి ఆదర్శ రాజధానిగా తీర్చిదిద్దే దుకు కేంద్రప్రభుత్వం సహకారంతో చేపట్టనున్న కోట్లది రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఘనస్వాగతం పలికి అనంతరం జరుగు బహిరంగసభలో పాల్గొనాలని మండల ప్రజానీకం తరలిరావాలి రావాలని మన్నేపల్లి కార్తిక్ నాయుడు పిలుపునిచ్చారు.

## ఘనంగా మే డే వేడుకలు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో కార్మిక దినోత్సవ వేడుకలను కార్మికులు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో సిపిఐ మండల కార్యదర్శి జీవి గురునాధం ఎర్రజెండాను ఎగురవేసి కార్మిక అమరవీరులకు నివాళి అర్పించారు. ఈసందర్భంగా పతాకాన్ని ఎగురవేసి అమరవీరులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని ఆరోపించారు. కార్మిక సంఘాలు పోరాటాలతో సాధించిన కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మిక లోకానికి ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని అన్నారు.కార్మిక హక్కుల కోసం, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న కార్మిక యోధులకు , కార్మిక సంఘాల నాయకులకు, కార్యకర్తలకు ,ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఉద్యమ నమస్కారాలు తెలిజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## ఎంపిపి దంపతులకు ఘన సన్మానం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల ఎం.పీ.పీ. గుమ్మ పద్మజ, గుమ్మ యల్లేష్ దంపతులు ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రగొండపాలెంలో పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల ప్రజలు ప్రధాని సభకు తరలిరండి



పిట్లలవానిపాలెం మేజర్ న్యూస్ : అద్భుతాల సృష్టికర్త, విజనరీ లీడర్, స్వర్ణాంధ్రప్రదేశ్ వ్యవస్థాపకులు, సంపద సృష్టికర్త, ఆంధ్రుల కలల సౌధం, నాడు హైటెక్ - నేడు అమరావతి ప్రజలు రాజధాని సంకల్పంతో శుక్రవారం నవ్య ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులను రూ.49,090 కోట్ల రూపాయలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శాశ్వత భవనాలకు పనులు శంకుస్థాపనకు విచ్చేయుచున్న మన భారత ప్రధాని నరేంద్ర మోది భారీ బహిరంగ సభకు బాపట్ల నియోజకవర్గం నుంచి స్థానిక శాసనసభ్యులు నరేంద్ర వర్మ నాయకత్వంలో మన కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొని సభను జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నారు. ఈ విషయమై స్థానిక శాసనసభ్యులు నరేంద్ర వర్మ నాయకులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ సభకు వచ్చే ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని, ఎండ తీవ్రతం తట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని,ఎండకు ఎవరు ఇబ్బంది పడకూడదని ఈ సందర్భంగా నాయకులను, అధికారులను ఆదేశించారు.

## పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని పేరంగుడిపల్లిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే పెన్షన్ 4 వేలకు పెంచడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేరంగుడిపల్లిలో నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే నిర్మాణంలో భాగంగా ఇళ్ళు కోల్పోతున్న బాధితులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. బాధితులకు ఇంటి స్థలం మంజూరు చేసి ఇళ్ళు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజిబో శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, సైకం మాలకొండారెడ్డి తదితరులు ఉన్నారు.

# జనగణనతో కులగణన ప్రకటన కేసన పోరాట ఫలితం



బాపట్ల, మేజర్‌న్యూస్: కుల గణన జరిపించడం ద్వారా సామాజిక న్యాయాన్ని గెలిపించేందుకు, ధర్మ యుద్ధం చేసిన ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పోరాటంతో సాధించారని జిల్లా కార్యదర్శి మారం రవికుమార్ పేర్కొన్నారు. ఈసారి జరిపే జనగణనతో సమగ్ర కులగణన జరుపుతామంటూ కేంద్రమంత్రి మండలి నిర్ణయించడాన్ని హర్షిస్తూ విజయోత్సవ సభ పట్టణంలోని బెస్తపాలెంలో మహాత్మగాంధి కూడలిలో జరిగింది. ముందుగా ప్రధాన మంత్రి మోదీ, రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు చిత్ర పటాలకు పాలాభిషేకం పలువురు నాయకులు చేశారు. ఈ సభలో నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షుడు ఆవుల మహేష్ మాట్లాడుతూ 1931 తర్వాత ఈ దేశంలో కుల గణన జరగలేదన్నారు. బీసీల సంక్షేమం అభివృద్ధి కోసం,అనేక దశాబ్దాలుగా జన గణనతో పాటే సమగ్ర కుల గణన జరపాలని సంఘం అధ్యక్షులు కేసన నేతృత్వంలో అనేక సార్లు అన్ని జిల్లాల ఉన్నతాధి కారులకు, చట్టసభల సభ్యులకు, ప్రభుత్వ అధినేతలకు విజ్ఞాపన పత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. దేశాభివృద్ధికి పట్టు కొమ్ములుగా, ఉత్పత్తి కులాలుగా, శ్రామిక వర్గంగా ఉన్న బీసీల సాధికారితకు కులగణన చేయడం అత్యంత కీలకంగా శంకరరావు నేతృత్వంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు అనేక పోరాటాలు- ఉద్యమాలు నిర్వహించారన్నారు. ఇటీవల ఏప్రియల్ 27న ఇదే అంశంపై విజయవాడలో జరిగిన మహా ర్యాలీని పోలీసులు భగ్నం చేసి, మా అధినేత కేసన శంకర రావును వృద్ధుడనే కనికరం కూడా లేకుండా, బలవంతాన లాక్కెళ్ళి, రోడ్డుపై ఈడ్చుకుంటూ, అడ్డదిడ్డంగా పోలీసు వ్యాన్ లో విసిరేశారని వాపోయారు. పోలీసు స్టేషన్ లో నిర్బంధించి,మా అధినేతల్ని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఇంత కర్కశంగా వ్యవహరించిన ఆంధ్ర పోలీసుల చర్యకు కుక్క కాటుకు చెప్పు దెబ్బగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించ చడం సంతోష దాయకమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం ప్రతి జిల్లా కేంద్రం లో జిల్లా అధ్యక్షుల నేతృత్వంలో,కేసన శంకరరావు, ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచుకుంటూ, మేళ తాళాల తో-యువత నృత్యాలు- కేరింతలతో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీసీ నేతలు ఆవుల సాయి, కంకణాల రాంబాబు, కొండా రాంబాబు, తీయా రాంబాబు, జంపాల సాయి, సందె పూడి పుల్లయ్య పాల్గొన్నారు.

## కొల్లూరులో మేడే వేడుకలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొల్లూరు ప్రజా సంఘాల కార్యాలయంలో సీపీఎం జెండాను సీపీఎం కొల్లూరు మండల కార్యదర్శి వేములపల్లి వెంకట్రామయ్య ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు, రిక్షా వర్కర్స్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు, పంచాయతీ కార్మికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సభకు అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలి: ఎంపీడీవో

అద్దంకి, మేజర్‌న్యూస్: దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతికి రానున్న నేపథ్యంలో హాజరయ్యే ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో బి. సింగయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం ఉదయం గ్రామపంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ, వెలుగు సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అద్దంకి మండలంలోని 26 గ్రామాలకు 13 బస్సులను కేటాయించారన్నారు. సభకు హాజరయ్యే వారికి అవసరమైన ఆహారం, మందులు, మంచినీరు, మజ్జిగ సంచులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. బస్సు బయలు దేరిన సమయం నుంచి తిరిగి ఇంటికి చేరే వరకు పూర్తి బాధ్యత సిబ్బందిదే అన్నారు. ఉదయం ఏడు గంటలకు ఆయా గ్రామాల నుంచి బస్సులు బయల్దేరాల్సి ఉంటుందన్నారు. వెలుగు ఏపీఎం సీహెచ్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

## పోలేరమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట గ్రామం నందు గురువారం శ్రీ పోలేరమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలచే కోలాటం భజన కార్యక్రమం భక్తులను మరింత ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరు మాలకొండయ్య ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చి అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్, సజ్జా హేమలత పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు. కమిటీవారు వచ్చిన భక్తులకు ఇబ్బంది కలుగకుండా అమ్మవారి తీర్థప్రసాదం అన్న సంతర్పణ ఏర్పాటు చేయడం జరిగింది.

## జగన్‌ను కలసిన వెంకటేశ్వరరెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లిలో ఆముదాల పల్లి పంచాయతీ రాములవీడు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఇనగనూరి వెంకటేశ్వరరెడ్డి పూల బొకే అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అధికారంలో లేదని ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని, భవిష్యత్తు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేనిని , అందరూ పార్టీ బలోపేతానికి గట్టి కృషి చేయాలని వెంకటేశ్వర రెడ్డిని మాజీ సీఎం జగన్ సూచించారు.

## నేడు నూతన ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల ప్రజలకు మంచి శుభవార్త గిద్దలూరు మండలంలోని విద్యార్థులకు, సామాన్య ప్రజలకు రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణ రాచర్ల గేట్ సెంటర్లోని సెయింట్ పల్స్ స్కూల్ నందు నూతన ఆధార్ నమోదు కేంద్రాన్ని శుక్రవారం నుంచి ప్రారంభించనున్నాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక యంఈవోలు కావడి వెంకటేశ్వర్లు, నాగభూషణ్ రెడ్డిలు హాజరు కానున్నారు. కనుక ఈ కార్యక్రమాన్నికి మీడియా మిత్రులు హాజరు కావాలని కోరారు.

# పింఛన్ పంపిణీలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి







మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని బుధవారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటిగా మార్కాపురం పట్టణంలోని 31, 32 వ వార్డుల్లో రాజ్యలక్ష్మి కాలనీలో సామాజిక భద్రత పెన్షన్లను ఇంటింటికి వెడలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్లే సామాజిక భద్రత పెన్షన్లు ఒకటవ తేదీ మధ్యాహ్నం లోపే పంపిణీ చేస్తున్నామన్నారు. ఆది గురు శ్రీ శంకరాచార్యుల వారి జయంతి సందర్భంగా మార్కాపురం పట్టణంలోని మార్కండేయ స్వామి ఆవరణలో ఉన్న శ్రీ జగద్గురు శంకరాచార్య వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని పవర్ ఆఫీస్ లో విద్యుత్ ఉద్యోగులు నిర్వహించిన మేడే ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం కంభం బస్టాండ్ వద్ద డ్రైనేజీ పూడిక తీత పనులను ప్రారంభించారు. తదనంతరం మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్‌లో గల శ్రీనివాస్ థియేటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మృదుల మోహన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికులకు ఎల్లప్పుడూ ఎర్రజెండా మాత్రమే అండ

### - సిపిఐ నాయకుడు డి.శ్రీనివాస్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రతినిత్యం కూలీనాలీ చేసుకుని బ్రతికే కార్మికుడికి ఎర్రజెండా ఒకటి మాత్రమే అండగా ఉంటుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి డి.శ్రీనివాస్ అన్నారు. మే డే సందర్భంగా మండల కేంద్రమైన త్రిపురాంతకం మండల సిపిఐ కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయం సముదాయంలో కార్మికులకు చిహ్నమైన ఎర్రజెండ్లను ఆవిష్కరణ చేసి వందన స్వీకారం చేశారు. కాగా మోటారు కారు ఫోర్ వీల్స్ వాహనాల స్టాండ్ వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో డి.శ్రీనివాస్ బాణాల రామయ్యలు ఎగరవేసి వందన స్వీకారం చేశారు అనంతరం కేక్ కట్ చేసి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేసికట్ చేసిన కేక ముక్కలను ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరి కూడా తీపి మిఠాయిలను కేక్ ముక్కలను పంపిణీ చేశారు. నాటి కార్మిక నేతలు ఎంతో కష్టపడి కార్మికుడు పరిశ్రమల్లో ఎనిమిది గంటలు మాత్రమే పనిచేసే విధంగా చట్టం తీసుకు వచ్చిన ఘనత సిపిఐకి దక్కిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మల్లికార్జున శ్రీను వెంకటేశ్వర్లు శాంతయ్య, ఎన్ఎస్‌పి వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ.శ్రీను, బి.శ్రీను, మస్తాన్, చెన్నయ్య, కోటి, నాసర్‌వలి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు జిల్లా స్థాయి ర్యాంకులు

దర్శి, మేజర్‌న్యూస్: ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్షల ఫలితాల్లో దర్శి మండలం చలివేంద్ర ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జిల్లా ప్రథమ ర్యాంకుతో పాటు మండల స్థాయిలో తొలి మూడు స్థానాలు సాధించారు. పరీక్ష 9 మంది విద్యార్థులు హాజరు కాగా ఎనిమిది మంది ఎంపికయ్యారు, పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు అనసూయ, లావణ్య, స్రవంతి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉచిత మధుమేహ వ్యాధి శిక్షణా శిబిరం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట, నీలకంఠపురం అనాధ వృద్ధ శరణాలయంలో ఈనెల 2వ తేదీ శుక్రవారం ఉచిత మధుమేహ వ్యాధి శిక్షణ శిబిరం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు నిర్వహించబడుతుందని ముఖ్య అతిథులుగా వేటపాలెం ఎస్ ఐ ఎం వెంకటేశ్వర్ బాబు ను ఆహ్వానించడం జరిగిందని, డాక్టర్ ఏ శంకర్ రెడ్డి( చీరాల )డా.బి బద్రీనాథ్ (వేటపాలెం) మధుమేహ వ్యాధి నిపుణులు రావడం జరుగుతుందని, కనుక మధుమేహం వ్యాధి ఉన్నవారు వైద్య పరీక్షల నిమిత్తము హాజరు కాగలరని అనాధ వృద్ధాశ్రమ కన్వీనర్ సత్రం మల్లేశ్వర రావు, ప్రెసిడెంట్ గుత్తి విశ్వేశ్వరరావు మండల ప్రజలకు తెలియపరిచడం జరిగింది.

# త్యాగాలకు నిలయం పోరాటాల స్ఫూర్తి ఎర్రజెండా: సిఐటియు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న సిఐటీయూ జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడారు వారు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం పిఎఫ్ ఈఎస్ఐ సమ్మె హక్కు పని భద్రత తదితర చట్టాలు మేడే స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకోవడం జరిగిందన్నారు. కానీ ప్రస్తుత పాలక ప్రభుత్వాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్పొరేట్లు యజమానులకు అనుకూలంగా చట్టాలను మార్పులు జరుగుతున్నాయి అన్నారు. 8 గంటల పని దినాన్ని మార్చేందుకు పెద్ద ఎత్తున దేశంలో కుట్రలు జరుగుతున్నాయి అన్నారు. దేశంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాల్లో రెగ్యులర్ ఉద్యోగాలను భర్తీ చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులతో నింపడం జరుగుతుందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా ప్రభుత్వాలే శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని అన్నారు అనేక సందర్భాల్లో సుప్రీంకోర్టులు సైతం కాంట్రాక్ట్ కార్మికులకు కనీస 26,000 ఉండాలని తీర్పులు ఇచ్చినప్పటికీ పెడచెవిన పెట్టడం జరుగుతుందన్నారు. మహిళలకు పెద్దపీట వేస్తున్నామని, మహిళలను గౌరవిస్తున్నామని చెప్తున్న ప్రస్తుత భారత పాలక ప్రభుత్వాలు స్కీం వర్కర్ల పేరుతో పెద్ద సంఖ్యలో మహిళలని కాంట్రాక్ట్ కార్మికులుగా, గౌరవ వేతనం పొందే కార్మికులుగా అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం తదితర రంగాలలో నియమించి ఎక్కడ కనీస వేతనం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేడే వేడుకలలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు జి.శ్రీనివాసులు, నాయక్, సివిల్ సప్లై ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు జి సుబ్బారెడ్డి, దోర్నాల బస్టాండ్ కంభం సుంకేసుల సెంటర్స్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే భాష, సాంబశివ, రామయ్య, ప్రైవేట్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు అన్నా రాము, శివ, మెడికల్ రిప్రజెంటే టివ్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు వై కొండయ్య, పోస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి చెన్నకేశవులు, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గొట్టం హరికృష్ణ ,ఆరేపల్లి రమణ, జిల్లా ప్రభుత్వ వైద్యశాల సానిటరీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు, రూబేను మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుబ్రమణ్యం, ఫ్లవర్ మార్కెట్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ కాజా , షేక్ బుజ్జి,షేక్ బడేసా, స్ట్రీట్ వండర్స్ యూనియన్ నాయకులు షేక్ నన్నేసా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ కరీముల్లా తదితర 14 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షులు కే సుబ్బారాయుడు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవాజి రాజు, రజక కార్మిక సంఘం జిల్లా నాయకులు పొదిలి మల్లికార్జున, సిఐటియు టౌన్ నాయకులు షేక్ నన్నేసా, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గుంటూరు కొండయ్య, ఏనుగుల సురేష్ కుమార్ మేడే కార్యక్రమాలకు నాయకత్వం వహించారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులపై పోరాడతాం




దర్శి, మేజర్‌న్యూస్: కార్మిక హక్కుల కోసం ఎర్రజెండా పోరాడుతుందని మేడే ప్రారంభించి 140 సంవత్సరాలు అయినా నేటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని కంకణాల ఆంజనేయులు అన్నారు. దరిశిలో శ్రీనివాస ధియేటర్ వద్ద సిఐటియు నిర్వహించిన సభకి ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. సిఐటియు మేడే ప్రదర్శన డప్పుల దరువులతో, కార్మిక గీతాలతో మహిళలు, కార్మికులు ఉత్సాహంగా నినదించారు. దరిశి పొదిలి రోడ్డు ఎల్.ఐ.సి ఆఫీసు వద్ద ఏజెంట్లయ జెండాని షేక్ కాలేబాషా, ఆటో వర్కర్స్ జెండాని ఇత్తడి కోటయ్య, అంకాల నాగయ్య, గడియారం స్థంభం వద్ద సిఐటియు జెండాని అలూరి ఇస్మాయిల్, సిఐటియు ఆఫీసు వద్ద ఆశా, అంగన్ వాడీల జెండాని జాలా సుశీలా, రత్నకుమారి, సిపియం ఆఫీసు వద్ద కె.వి.పిచ్చయ్య, రాగిపిండి రామ్ కోటిరెడ్డి, పోట్లూరి పుల్లయ్య, ఎన్‌జి రంగా అగ్రికలర్స్ ఆఫీసు వద్ద రామ్ మోహాన రావు, సంఘాల జెండాలను ఆవిష్కరించారు.

**ఎ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో...**

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను ఎ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోటం శెట్టి హనుమంత రావు మాట్లాడుతూ చికాగో నగరంలో 8 గంటలు పని దినాలు సాదించుకోవటం కోసం శ్రామికులు పోరాటం చేసి ప్రాణాలుఅర్పించి 8 గంటలు పనిదినాలు సాధించారు అన్నారు. కురిచేడు రోడ్డులోని ఆర్.డబ్ల్యూ.ఎస్ కార్యాలయం వద్ద జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్. కరుణానిధి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులుయాదవ్, ఆర్. డబ్ల్యూ. ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగరకొండ శ్రీను, విజయ్, మున్సిపల్ యూనియన్ నాయకులు యిర్మీయా, శ్రీకాంత్, నవీన్, ఒడిసె నాగేశ్వరరావు, అరునూరి బాబు, ఎన్.ఎస్.పి నాయకులుశేఖర్, కోటేశ్వరరావు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటరావు, శ్రీను, శివయ్య ఆటో యూనియన్ నాయకులు సుబ్బారెడ్డి, సిహెచ్ అరుణ, అంజమ్మ, ఎ.ఐ.టి.యు.సి అనుబంధ ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు ర్యాలీ నిర్వహించారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఆదిమూలపు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పచ్చవ గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టీ.బ్రహ్మయ్య కుమార్తె వివాహానికి కొండేపి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నిక శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షుడు బత్తిన మదన్ మనోహర్ వధూవరులను ఆశీర్వదించారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ విజయవంతం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం గురువారం 95శాతం పెన్షన్ పంపిణీ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. ఈ మండలంలో 15 సచివాలయాల్లో సిబ్బందిచే ఈ పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. పెన్షన్ దారుల ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.

## మాజీ సిఎం జగన్‌ను కలసిన సుభాష్ చంద్రబోస్‌రెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ పేరం సుభాష్ చంద్రబోస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అధికారంలో లేదని ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని, భవిష్యత్తు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేనిని , అందరూ పార్టీ బలోపేతానికి గట్టి కృషి చేయాలని పేరం సుభాష్ చంద్రబోస్ రెడ్డిని మాజీ సీఎం జగన్ సూచించారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలసిన వర్షం ఫిరోజ్



పొదిలి,మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీమండల సేవల అధ్యక్షులు వర్షం ఫిరోజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ అధికారంలో లేదని ఎవరు అధైర్యపడాల్సిన పనిలేదని, భవిష్యత్తు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేనిని , అందరూ పార్టీ బలోపేతానికి గట్టి కృషి చేయాలని వర్షం ఫిరోజ్‌కు మాజీ సీఎం జగన్ సూచించారు.

## శ్రమజీవుల విజయభావుటా ఎర్రజెండా




చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ కార్మికులకు అండ ఎర్ర జెండా అని పోరాటాలతోనే హక్కులు సాధ్యమవుతాయని ఆదిశగా ఏపీ ఫెడరేషన్ పనిచేస్తూ కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తుందని ఏపీ ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్ టిడి కంపెనీ వర్కర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి అన్నారు. బుధవారం మేడే సందర్భంగా స్థానిక ఐఎల్టిడి కంపెనీ గేటు వద్ద ఏపీ ఫెడరేషన్ ఆఫ్ ఐ ఎల్ టి డి కంపెనీ వర్కర్స్ (సిఐటియు) అనుబంధ ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఫెడరేషన్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి మేడే జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికుల సంక్షేమం వారి హక్కుల సాధన కోసం ఫెడరేషన్ ఆది నుంచి పనిచేస్తుంది అన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కార్మికవర్గం పండుగ మేడే విజయవంతంగా జరుగుతుందన్నారు. కార్మికరాజ్యం వచ్చినప్పుడే కార్మికులకు పూర్తి హక్కులను రక్షించుకోలగుతామని, పటిష్టంగా అమలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం వసంతరావు, ఎల్.జయరాజు, ఆర్‌విఎస్ రామిరెడ్డి, ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి.సుధాకర్, బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్సులు బోయిన పోతురాజు, ఘంటా సుధీర్, రాష్ట్ర కోశాధికారి పఠాన్ కాలేషా, సిహెచ్ భాస్కర్ రావు, తిరుమల రావు, ఎం.సత్య మూర్తి, బోయా పోతురాజు, పలువురు ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా యేసురెడ్డి జన్మదిన వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దిరిశాల రమణ రెడ్డి మనమడు మాజీ ఎమెల్యే రాజ గోపాల్ రెడ్డి తనయుడు దర్శి నియోజకవర్గం జనసేన నాయకులు దిరిశల యేసురెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం జనసేన నాయకులు బోటుకు రమేష్, మారెళ్ల మాజీ సొసైటీ అధ్యక్షులు మట్టా సుబ్బారెడ్డి, ఐ.టి.సి స్టాఫ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అడపా సుధాకర్ రెడ్డి, ముండ్లమూరు జనసేన మండల పార్టీ అధ్యక్షులు తోట రామారావు, నియోజక వర్గం జనసేన ఎస్‌సి సెల్ అధ్యక్షులు పులి కిషోర్, మండల ఎస్‌సి సెల్ జనసేన అధ్యక్షులు మంచు కిషోర్ నియోజకవర్గంలోని టిడిపి, బీ.జె.పి, జనసేన నాయకులు కార్యకర్తలు యేసు రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఘనంగా మేడే వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలం కేంద్రమైన జరుగుమల్లిలో సిపిఎం నాయకులు కేవి శేషయ్య తన్నీరు సుబ్బారావు ఆధ్వర్యంలో మేడే వేడుకలు గురువారం జరుపుకున్నారు. తొలుత పార్టీజెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ వేసుపోగు మోజేష్ మాట్లాడుతూ ఈరోజు ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు జరుపుకునే పర్వదినం మేడే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బెజవాడ శివయ్య, గుడిపూడి అంకయ్య, ఈ.యేసు, మల్లేష్, వెంకటేశ్వర్లు, ఎం.శీను పాల్గొన్నారు.

## కొనకనమిట్లలో ఘనంగా మే డే వేడుకలు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: స్థానిక గుజ్జుల యలమందారెడ్డి స్మారక భవనంలో సిపిఐ, ఏఐటీయూసీ అధ్యర్యంలో మేడే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మేడే సందర్భంగా జెండాను సిపిఐ మండల కార్యదర్శి కె కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొండయ్యలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం రక్త తర్పణం చేసిన రోజే మేడే అని,20 పని గంటల నుంచి విముక్తి అయి 8 గంటల వరకు కుదించడం జరిగింద న్నారు. చికాగోలో పెద్ద ఎత్తున కార్మికులు తమ హక్కుల కోసం సమ్మె నిర్వహించారని, ఆ సమ్మెలో ఎందరో పోలీసు కాల్పులకు బలి అయ్యారన్నారని గుర్తుచేశారు. అనంతరం మేడే వర్థిల్లాలి, ప్రపంచ కార్మికులరా ఏకం కండి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పి పిచ్చయ్య, సిగనం శ్రీను,ఎం రాఘవయ్య, పి కాంతారావు, వెంకటనారాయణ, గురవయ్య, వెంకటేశ్వర్లు, బాలస్వామి, సిహెచ్ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు. సి ఐటీ యు ఆధ్వర్యంలో... సిఐటియు ఆధ్వర్యంలో మండల సముదాయం వద్ద మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పొదిలి ప్రాంతీయ సిపిఎం కార్యదర్శి బాలనరసయ్య గురువారం జండా ఆవిష్కరించారు. మే డే విశిష్టత గురించి వారు వివరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆరికట్ల శ్రీను, లింగోజి, ప్రసాదు, భవన నిర్మాణ కార్మికులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## పింఛన్ల పంపిణీలో ఎంపీడీవో మహబూబాషా



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పథకం కింద మే నెల ఒకటో తేదీ గురువారం సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో మండలంలో పింఛన్ల పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని రామగోపాలపురం, వెలిగండ్ల, ఇమ్మడిచెరువు తదితర గ్రామాల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్లను ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, రామగోపాలపురం సర్పంచ్ బొబ్బ రమణారెడ్డి, ఐటీ ఉద్యోగి బొబ్బ నాగభూపాల్ రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను వసూళ్లలో గిద్దలూరు జిల్లాలో మొదటిస్థానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం వారి ఆదేశముల మేరకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఏప్రిల్ మాసములో 5శాతం పన్ను రాయితీతో ఆల్ ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్‌లలో డిమాండ్ రూ.5.07కోట్లు, వసూళ్లు రూ : 1.42 కోట్లుతో 27.80శాతం వసూళ్లు జరిగి గిద్దలూరు నగర పంచాయతీ జిల్లాలో మొదటి స్థానము సాధించడమైనదని కమిషనర్ ఐ శ్రీనివాసులు తెలిపారు. గత ఏడాది కంటే రూ: 24 లక్షలు అధికంగా పన్ను వసూళ్లు చేశారు. ఇంటి పన్ను బకాయిలపై 50శాతం వడ్డీ రాయితీ ఇంటి పన్నుపై 5 శాతము రాయితీతో ఇంటిపన్నులు, ఖాళీ స్థలము పన్నులు చెల్లించిన గిద్దలూరు నగర పంచాయతీ ప్రజలకు గిద్దలూరు నగరపంచాయతీ కమీషనర్ ఐ శ్రీనివాసులు గారు కృతజ్ఞతలు తెలిపినారు.పన్ను చెల్లింపుదారులు సకాలంలో ఆస్తి పన్ను చెల్లించడం ద్వారా పట్టణాభివృద్ధిలో భాగస్వాములు అయ్యారన్న కమిషనర్ 2024 - 2025 ఆర్థిక సంవత్సరమునకు కూడా గిద్దలూరు నగర పంచాయతీ 73.37శాతం ఇంటి పన్ను వసూళ్లతో జిల్లాలో మొదటి స్థానంలో రాష్ట్రంలో 17వ స్థానంలో ఉన్నదని కమిషనర్ ఐ.శ్రీనివాసులు గుర్తు చేశారు. గిద్దలూరు నగర పంచాయతీ ఏర్పడి ఇప్పటికి దాదాపుగా 15 సంవత్సరములు అయినదని ప్రస్తుతం 2024-2025వ ఆర్థిక సంవత్సరపు ఇంటి పన్ను వసూళ్లలో జిల్లా మొదటి స్థానం మరియు 2025-26వ ఆర్థిక సంవత్సరము ఏప్రిల్ నెలలో 5% ఇంటి పన్ను రాయితితో ఇంటిపన్ను వసూళ్లలో ప్రగతి సాధించి జిల్లాలో మొదటి స్థానం సాధించడం గొప్ప విషయమని కమిషనర్ ఐ శ్రీనివాసులు గారు తెలిపినారు. ఇలాగే పట్టణ ప్రజల సహకారం ఉంటే 2025-2026 ఆర్థిక సంవత్సరపు ఇంటి పన్ను వసూళ్లలో 31-03-2026 నాటికి 100కు 100శాతం వసూళ్లు సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించగలమని ధీమా వ్యక్తం చేశారు. పన్ను వసూళ్లకు అద్భుతంగా కృషి చేసిన అడ్మిన్ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, కలెక్షన్ స్పెషల్ టీమ్ లకు అభినందనలు తెలిపారు. అలాగే ప్రణాళికాబద్దంగా ఇంటి పన్ను వసూళ్లు జరిగేలా పర్యవేక్షణ చేసిన రెవిన్యూ అధికారి బివి రంగారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ షేక్ టపా ఖాదర్ వలి, జూనియర్ అసిస్టెంట్ పాలుగుళ్ల ఆది నారాయణ రెడ్డి, వారలకు ప్రత్యేక అభినందనలు కమిషనర్ ఐ.శ్రీనివాసులు తెలిపారు.

## ఘనంగా మేడే వేడుకలు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు, నాగులుప్పలపాడు, నిడమానూరు, చదలవాడ, కనపర్తి, ఒమ్మెవరం, మట్టిగుంట, ఈదుమూడి తదితర గ్రామాల్లో గురువారం సిఐటియు ఆద్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉప్పుగుండూరు లో బస్టాండ్ సెంటరులో సిఐటియు జెండాను ఆవిష్కరించి అనంతరం వాటర్ ప్లాంట్ వద్ద ఉన్న పార్క్ వరకు ర్యాలీ నిర్వహించి మెకానిక్ వర్కర్స్ ఆద్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు పాలపర్తి బాబు సిఐటియు జెండాను ఆవిష్కరించారు అదేవిదంగా తదితర గ్రామాల్లో సిఐటియు జెండాను ఆవిష్కరించారు ఈసందర్బంగా సిపిఎం మండల కార్యదర్శి టి శ్రీకాంత్ మాట్లాడతూ కార్మికులు పోరాడి సాదించుకున్న హక్కులను నేడు కేంద్రప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. కార్యక్రమంలోసిపిఎం జిల్లానాయకులు జె జయంతి బాబు, ఎన్‌రామారావు, పాలపర్తి బాబు, కందుల చిరంజీవి, అంకమ్మ, అన్నవరపు చిరంజీవి, స్టాలిన్, ఏ వెంకటసుబ్బయ్య, పసపులేటి ఆంజనేయులు, కొమ్మూరి లక్ష్మయ్య,కాకాని సుబ్బారావు, భవణ నిర్మాణ కార్మికులు, మెకానిక్ వర్కర్లు , పంచాయతీ కార్మికులు ఆటోవర్కర్లు పాల్గొన్నారు.

## శారమ్మ కుటంబానికి లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం



దర్శి, మేజర్‌న్యూస్:లయన్స్ క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ ఆధ్వర్యంలో గురువారం దర్శి మండలం లంకోజనపల్లి గ్రామంలోని ఎస్. సి కాలనీ చెందిన సారమ్మ అనే మహిళ రోజువారి పనుల నిమిత్తం ఆటోలో వెళ్తూ ఆటో బోల్తాపడి మృతిచెందినది. మృతి చెందిన మహిళ కుటుంబ సభ్యులను పరామర్శించి లయన్స్‌క్లబ్ అఫ్ దర్శి స్నేహ సభ్యుల సహాయ సహకారములతో పదకొండువేల రూపాయలు నగదును ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమానికి రూ.6వేలు ఆర్థిక సాయంను డాక్టర్ మేడికొండ మల్లారెడ్డి, డాక్టర్ సద్ది తేజస్విని, శివారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి అందచేశారు. డాక్టర్ మల్లారెడ్డి హాస్పిటల్స్ దర్శ ఈ సందర్భంగా క్లబ్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన లయన్ క్లబ్ సభ్యులు బిజ్జం. నాగార్జున రెడ్డి లయన్ యనుముల నర్సారెడ్డి లయన్ చింతా .తిరుపతి రెడ్డి, సీనియర్ లయన్ బూదాటి ఆంజనేయులు, లయన్ చేరెడ్డి ఇక్కా రెడ్డి ,లయన్ కల్లూరి. విద్యాసాగర్ రెడ్డి జిల్లా ఎన్విరాన్మెంట్ చైర్ పర్సన్ కు క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి క్లబ్ ప్రెసిడెంట్ తమ్మవరపు ఫణి బాబు , క్లబ్ సభ్యులు ధనిరెడ్డి వెంకట రెడ్డి , సిరి చాపల ఖాసీం సాహెబ్, జె.సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ముప్పాళ్ళపాడు గ్రామ పార్టీ అధ్యక్షులుగా దిరిశనం వెంకటేశ్వర్‌రెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్లపాడు గ్రామ తెలుగుదేశంపార్టీ సమావేశం గురువారం గ్రామ శివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో గ్రామతెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా దిరిశనం వెంకటేశ్వరరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షునిగా కుమ్మరి తిరుపతయ్యని, ప్రధానకార్యదర్శిగా కోలా గురవయ్యని, ఏడుగురితో కలిపి మొత్తం 10మందిని ఏకగ్రీవంగా ఎన్నకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణకు అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్మల్నగర్‌లోని కార్యాలయంలో పత్రికా సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్‌గా ఎన్నికైన మండవ మురళీకృష్ణకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని కమ్మ సంఘాలను కలుపుకుని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, ఇప్పటికే రాష్ట్రంలో 12 హాస్టల్స్ ఉన్నాయని ఈ సంఖ్య నీ పెంచుతామని అన్నారు. ఈ ట్రస్ట్ ప్రధానంగా 4 అంశాలకు ప్రాధాన్యత ఇస్తుందని విద్య, వైద్యం, స్వయం ఉపాధి, క్రీడలు వంటి అంశాలపై దృష్టి సారిస్తుందని, ఎవరైతే మెరిట్ లో ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారో వారిని గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ మురళీకృష్ణ సమర్థవంతంగా సేవా కార్యక్రమాలు చేపడతారని నమ్మకంతో వారికి ఈ బాధ్యతలు పెద్దలు ఇచ్చారని, అనతి కాలంలో ప్రకాశం జిల్లా సంఘానికి గుర్తింపు తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిడిపోతు వెంకటేశ్వర్లు, అలా హనుమంతరావు, కాట్రగడ్డ రఘుపతి రావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, అబ్బూరి నవీన్, నాగుబోయిన భాస్కరరావు,పావులూరి పద్మజ, వద్దెంపూడి సుజాత, మండవ సుబ్బారావు, బొడ్డపాటి వెంకట్, మోటుపల్లి వెంకటేశ్వర్లు చౌదరి, అంగళకుర్తి నరసింహారావు, కరిచేటి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ సంఘాల ప్రముఖులు మురళీకృష్ణనీ కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## మేడే విప్లవ పోరాట స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం పోరాడుదాం

ఒంగోలు, మేజర్‌న్యూస్:కార్మికులు ఎంతో కాలంగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మిక వర్గ హక్కులపై దాడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికుల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని, సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు కార్మికులకూ పిలుపు నిచ్చారు. గురువారం అంతర్జాతీయ కార్మికవర్గ పోరాటదినం మేడే సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు), సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని మరి చెట్టు కాలనీ, ప్రగతికాలనీ, రామ్‌నగర్ ఒకటో లైను, ఒంగోలులోని మాదాల నారాయణ స్వామి భవనం నందు జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ కార్మిక దీక్ష దినాన్ని ఆవశ్యకతను వివరిస్తూ జరిగిన దృశ్య మాలిక కళా ప్రదర్శనను ఉద్దేశించి అయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి బి పద్మ, అరుణోద రాష్ట్ర అధ్యక్షులు జాలన్న, చక్కరిక్ష వర్కర్ సీనియర్ నాయకుడు నారాయణ, ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు మోజేష్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్, పిడిఎస్యు నాయకులు రాజశేఖర్, శ్యాం, కార్మిక నాయకులు తిరుమల రావు, నారాయణ, సీతారావమ్మ, అమ్మాజీ, సిహెచ్ పద్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.




# ఈ ఫుడ్ తింటే ఎముకలకు డేంజర్



మీ శరీరంలో ఎముకలు స్ట్రాంగ్‌గా ఉండాల ంటే కొన్ని పోషకాహార పదార్థాలు తీసుకోవా లని వైద్యులు సలహాలు, సూచనలు ఇస్తుం టారు. అయితే వారు సూచించేవి సహజంగా ఎముకలు బలంగా ఉండడం కోసమే ఎక్కువగా సూచిస్తుంటారు. ఎందుకంటే మనం సమస్య ఎదురైనప్పుడు మాత్రమే డాక్టర్లను సంప్రదిస్తాం కాబట్టి వారు ఆ సలహాలు ఇస్తుంటారు. అయితే కొన్ని ఆహార పదార్థాలు తినడం వల్ల ఎముకలు గుల్లబారి ధృడత్వం కోల్పోతాయి. అయితే తిన్న వెంటనే వాటి ప్రభావం చూపవు. కాలక్రమేణ దీర్ఘకాలంలో ఎముకలు పెలుసుగా మారుతాయి. ఎముకల్లో కాల్షియం లెవెల్స్‌ను తగ్గించి ఎముకల సాంద్రతను తగ్గించే ఆహార పదార్థాలను తెలుసుకుని ముందు జాగ్రత్తలు తీసుకుంటారనే ఉద్దేశ్యంతో సూచిస్తున్నాం.. ఎముకలకు నష్టం కలిగించే ఆహార పదార్థాలు ఇలా... ఎక్కువ మోతాదులో చక్కెర పదార్థాలు తీసుకోవడం వల్ల కాల్షియం స్థాయి తగ్గి ఎముకల సాంద్రత తగ్గుతుంది. కెఫిన్ ఎక్కువగా ఉండే ద్రవ పదార్థాలను కూడా అధికంగా తీసుకోకూడదు. వీటిని అధికంగా ఎక్కువగా తీసుకోవడం వల్ల ఎముకలు బలహీనమవుతాయి. ఉప్పు అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటే మూత్ర పిండాల ద్వారా బయటకు అధిక కాల్షియాన్ని బయటకు పంపించేస్తాయి. సో.. ఉప్పు అధికంగా ఉండే ఫిజ్జా, రోల్స్, సాండ్విచ్‌లను తినడం తగ్గించాలి. బీన్స్‌ను అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల కాల్షియం స్థాయిలు తగ్గుతాయి. ఈ ఆహార పదార్థాలను ముందు నుంచి తగ్గించుకుంటూ.. జాగ్రత్తలు పాటిస్తే ఎముకలు పటిష్టంగా ఉంటాయి. ఎముకలు పటుత్వం కోల్పోయిన తరువాత జాగ్రత్తలు తీసుకునే కంటే వీటిని కంట్రోల్ చేసుకుని జీవితాన్ని హాయిగా ఎంజాయ్ చే.